
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం


తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 62, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 04 - జూన్ - 2026 , వెల రూ.5/-






## నోటీసులు ఇస్తే మాకెందుకు బెంగ
# అర్చనమ్మ అండ ఉండగా




### అక్రమాలకు అండగా అర్చనమ్మ – యంత్రాంగం మాకేం పని!



ఎల్బీనగర్,జూన్ 3(నేటి శుభోదయ):టిపిఎస్ అధికారి అర్చన అమ్మ అండదండలతో విక్రమార్కులకు ఎంతో హ్యాపీగా సాగుతున్న అక్రమ నిర్మాణాల దందా.అందులో భాగంగానే ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని బీడీ రెడ్డి గార్డెన్ నుండి నంది హిల్స్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ అక్రమ షెడ్ నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ,అధికారులు కేవలం నోటీసులు జారీ చేయడానికే పరిమితమయ్యారని ప్రజలు మండిపడుతున్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం వ్యవహరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది.నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చామని అధికారులు చెబుతున్నప్పటికీ,పనులు మాత్రం యధావిధిగా కొనసాగుతుండటం వెనుక అసలు కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నోటీసులు జారీ చేయడం ఒకవైపు,నిర్మాణం కొనసాగడం మరోవైపు ఉండటంతో అవి కేవలం తూతూ మంత్రంగా మారిపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డిప్యూటీ కమిషనర్ భునగిరి శ్రీనివాస్,ఏసీపీ ప్రతాప్,టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ అర్చన,చైన్‌మెన్ సత్యనారాయణల పర్యవేక్షణలోనే ఈ ప్రాంతం ఉండగా ఇంత పెద్ద నిర్మాణం ఎలా జరుగుతోందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ముఖ్యంగా ఏసీపీ ప్రతాప్ వ్యవహారం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని,ఫిర్యాదులపై స్పందన లేకపోవడం వల్ల అక్రమ నిర్మాణదారులు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపిస్తున్నారు.టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ అర్చనపై కూడా స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.సెక్షన్ ఆఫీసర్ అర్చన ఆశీర్వాదం ఉంటే చాలు ఎన్ని అక్రమ నిర్మాణాలైనా చేసుకోవచ్చు అ నే వ్యాఖ్యలు ప్రజల మధ్య వినిపిస్తున్నాయి.అధికారుల నిర్లక్ష్యమా.? లేక లంచాలే కారణమా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మున్సిపల్ నియమ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అందినంత దోచుకోవడమేనా డ్యూటీ..అందినంత అందుకో దొరికినంత పుచ్చుకో అన్న ధోరణిలో ఎల్బీనగర్ సర్కిల్ లో కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో మున్సిపల్ శాఖ పై ప్రజల విశ్వాసం పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణకు వర్ష సూచన..
# 18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



- తెలంగాణలోని పలు జిల్లాలకు వర్ష సూచన
- 18 జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

2లో

## కర్ణాటక ముఖ్యమంత్రిగా
# డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం



బెంగళూరు: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ బెంగళూరులోని లోక్ భవన్‌లో కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణ స్వీకారం చేయించారు. మరో 13 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

2లో

## సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా
# డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

### తెలంగాణలో పెట్టుబడులు, వాణిజ్యంపై ప్రధానంగా చర్చలు



- ఐటీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో సహకారానికి అంగీకారం
- పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ హామీ

హైదరాబాద్: తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే మిగతా 2 లో

## రూ.60 వేల కోట్ల
# భూములు స్వాధీనం



హైదరాబాద్: 'రాష్ట్రంలో ప్రజలు రాచరిక ఆలోచనలు, నియంతృత్వ పోకడలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఆదరాభిమానాలు చూపడం మాకు ఎనలేని శక్తిని ఇచ్చిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. మేం పాలకులుగా కాకుండా సేవకులుగా బాధ్యత నిర్వర్తిస్తున్నాం. క్యూర్ ఏరియాలో ప్రభుత్వ భూములు, చెరువుల్లో కబ్జాలను తొలగించడం ద్వారా రూ.60 వేల కోట్ల విలువైన 1,045 ఎకరాలకు పైగా భూములను హైడ్రా స్వాదీనం చేసుకుంది. మెట్రో రైలు కొనుగోలు చేసి ప్రజల ఆస్తిగా మార్చాం. ఫేజ్--1 కింద మూసీ ప్రక్షాళన ప్రారంభించాం. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని మిగతా 2 లో

## విశాఖ ఫార్మా, వ్యవసాయ ఎగుమతిదారులకు
# ప్రత్యేక రుణాలు అందించాలి

### లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపిన బ్యాంక్ యాజమాన్యం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రభుత్వ నియంత్రణలోని అతిపెద్ద రిటైల్ బ్యాంకింగ్ సంస్థ స్బేర్‌బ్యాంక్‌తో కీలక చర్చలు జరిపారు. మాస్కోలో స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్‌తో భేటీ అయిన లోకేష్, భారత్‌లో బ్యాంకింగ్, టెక్నాలజీ, స్మార్ట్ సిటీ రంగాలలో సహకారానికి సంబంధించి పలు ముఖ్యమైన ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... స్బేర్‌బ్యాంక్ అభివృద్ధి చేసిన 'గిగాచాట్ ఎల్ఎల్ఎం'ను భారత బ్యాంకింగ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రిటైల్ రంగాలకు విస్తరించాలని మిగతా 2 లో



## తెలంగాణ నాలుగు కోట్ల
# మంది జాగీర్


### పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్

- తెలంగాణ ఇక్కడి భూమిపుత్రుల జాగీరని వ్యాఖ్య
- పవన్ ఎక్కడైనా పోటీ చేసుకోవచ్చన్న కేటీఆర్
- కానీ, సెక్రటేరియట్‌లో పెత్తనం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు.

హైదరాబాద్: తెలంగాణ ఇక్కడున్న నాలుగు కోట్ల మంది భూమి పుత్రుల జాగీరని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు మిగతా 2 లో

## తెలంగాణలో భూముల ధరలు పెంపు..
# జూన్ 5 నుంచి అమల్లోకి..




హైదరాబాద్,రాజేంద్రనగర్,జూన్ 3 (నేటి శుభోదయ): తెలంగాణలో సవరించిన భూముల ధరలు జూన్ 5 నుంచి అమల్లోకి రానున్నాయి.భూముల ధరలను క్రమబద్దీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ధరలను సవరిస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.భూముల విలువల సవరణను శాస్త్రీయంగా,హేతుబద్ధంగా చేపట్టినట్లు పేర్కొన్నారు.ఆర్థిక నిపుణులు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదిక మేరకు ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని విస్తృత స్థాయిలో అధ్యయనం నిర్వహించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు.ప్రాంతాల వారీగా మార్కెట్ ధరలు,రిజిస్ట్రేషన్లు,ప్రభుత్వ విలువల మధ్య వ్యత్యాసాలను పరిశీలించి శాస్త్రీయ పద్ధతిలో కొత్త విలువలను నిర్ణయించామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సమగ్ర కసరత్తు లేకుండా.. అశాస్త్రీయ పద్ధతుల్లో 2021-22 సంవత్సరాల్లో కేవలం 6 నెలల వ్యవధిలోనే రెండు సార్లు భూముల ధరలను పెంచడంతో పాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలను 6 శాతం నుంచి 7.5 శాతానికి పెంచిందని మంత్రి పొంగులేటి గుర్తుచేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన సవరణలు క్షేత్రస్థాయి అధ్యయనం లేకుండా కేవలం శాతం గణనల ఆధారంగా,పట్టికల ప్రకారం చేపట్టడం వల్ల కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువ కంటే చాలా తక్కువగా,మరికొన్ని ప్రాంతాల్లో అధికంగా విలువలు నిర్ణయించినట్లు స్పష్టం చేశారు.వాస్తవ మార్కెట్ ధరలకు..ప్రభుత్వ విలువలకు మధ్య భారీ అంతరం ఉండటం వల్ల భూ లావాదేవీలలో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని..ఈ పరిస్థితులను సరిదిద్దేందుకు రాష్ట్రంలోని అన్ని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల (ఎస్ ఆర్ ఓ)పరిధిలో మార్కెట్ విలువల పునర్విమర్శ చేపట్టామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.గ్రామీణ,పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు స్థానిక పరిస్థితులను పరిశీలించి సవరించిన విలువలను రూపొందించి ఆమోదించాయని పేర్కొన్నారు.ఇక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా..వాస్తవ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా,పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఈ సవరణలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి,భూ లావాదేవీలలో పారదర్శకత పెంపునకు,ప్రభుత్వ ఆదాయ వృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు

## నెహ్రూ రికార్డు బద్దలు..
# సుదీర్ఘకాలం పాలించిన ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్ర!

- జూన్ 10 నాటికి ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకోనున్న మోదీ
- 4,398 రోజుల పాటు పాలించిన నేతగా ఇప్పటి వరకు నెహ్రూ పేరిట రికార్డు
- 4,077 రోజులు అధికారంలో ఉన్న ఇందిరా గాంధీ
- అత్యధిక కాలం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధిగా ఇప్పటికే మోదీ పేరిట రికార్డు




ఢిల్లీ: భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో అరుదైన మైలురాయిని అందుకోనున్నారు. దేశంలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానిగా మిగతా 2 లో

## రష్యా-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కీలక రక్షణ ఒప్పందం..
# పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పులు!

ఢిల్లీ: అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతో రష్యా తన మొట్టమొదటి అధికారిక సైనిక-సాంకేతిక సహకార ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మాస్కోలో జరిగిన అంతర్జాతీయ భద్రతా సదస్సులో ఆఫ్ఘన్ రక్షణ మంత్రి మహ్మద్ యాకూబ్, రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా తాలిబాన్లకు ఆయుధాల సరఫరా, సైనిక సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, శిక్షణ, సంయుక్త ప్రాజెక్టులు చేపట్టే అవకాశం ఉంది. గతంలో తాలిబాన్లను వ్యతిరేకించిన రష్యా, 2025లో తాలిబాన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించిన మొదటి దేశంగా నిలిచింది. ఇప్పుడు ఏకంగా వ్యూహాత్మక భద్రతా భాగస్వామిగా మారడం గమనార్హం. మాస్కోపై జరిగిన 'క్రాకస్ సిటీ హాల్' దాడి తర్వాత ఐసిస్-కె ఉగ్రవాద సంస్థను అణచివేయడం రష్యాకు అత్యంత కీలకంగా మారింది. అలాగే, 2021లో అమెరికా నిష్క్రమణ తర్వాత ఏర్పడిన శూన్యతను భర్తీ చేస్తూ మధ్య ఆసియాలో తన పట్టును నిలుపుకోవాలని రష్యా భావిస్తోంది. ఈ రక్షణ ఒప్పందం పాకిస్థాన్‌కు తీవ్ర కలవరాన్ని కలిగిస్తోంది. ఇటీవలి కాలంలో సరిహద్దు ఘర్షణలు, టీటీపీ (తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్థాన్) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ఆశ్రయం కల్పిస్తోందనే పాక్ ఆరోపణల వల్ల తాలిబాన్-పాక్ సంబంధాలు క్షీణించాయి. ఇప్పుడు తాలిబాన్లకు రష్యా ఆయుధాలు అందిస్తే అది ఇస్లామాబాద్‌కు ప్రత్యక్ష భద్రతా సవాలుగా మారుతుంది. ఇది భారత్‌కు సానుకూల పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు చైనా ఇప్పటికే ఆఫ్ఘనిస్థాన్‌లోని లిథియం, రాగి వంటి ఖనిజ వనరులపై కన్నేసి తాలిబాన్లతో సంబంధాలను బలపరుచుకుంటోంది. ఈ రష్యా-తాలిబాన్ ఒప్పందం దక్షిణ, మధ్య ఆసియాలో అధికార సమీకరణాలను పూర్తిగా మార్చబోతోంది.

# ఇరాన్‌తో చర్చలు ఆగలేదు: ట్రంప్ స్పష్టత

ఢిల్లీ: ఇరాన్‌తో చర్చలు నిలిచిపోయాయంటూ వస్తున్న వార్తలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. ఇవి తప్పుడు ప్రచారాలని కొట్టిపారేశారు. ఇరు దేశాల మధ్య సంప్రదింపులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, ఇటీవలి రోజుల్లో కూడా అవి చురుగ్గా జరిగాయని స్పష్టం చేశారు. చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందన్న వాదనలు "తప్పుడు, నిరాధారమైనవి" అని ట్రంప్ అభివర్ణించారు. జూన్ 2వ తేదీన కూడా చర్చలు జరిగాయని తెలిపారు. "గత నాలుగు రోజులు, మూడు రోజులు, నిన్న, ఈరోజు... ఇలా ప్రతిరోజూ మా మధ్య చర్చలు జరుగుతూనే ఉన్నాయి," అని ఆయన తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. చర్చల్లో పురోగతి ఉన్నప్పటికీ, తుది ఒప్పందంపై అనిశ్చితి కొనసాగుతోందని ఆయన అంగీకరించారు. 2025లో అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలు, హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ శాంతి చర్చలు ప్రారంభమయ్యాయి. అయితే, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కార్యకలాపాల వంటి అంశాలపై అసంతృప్తితో చర్చలు ఆగిపోయాయని ఇరాన్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇరాన్ అణు కార్యక్రమం, ఆంక్షల ఉపసంహరణ, హార్ముజ్ జలసంధిని నౌకా రవాణాకు పూర్తిగా తెరవడం వంటివి ఈ చర్చల్లో కీలక అంశాలుగా ఉన్నాయి. గతంలో చర్చించడానికి ఇష్టపడని అణు అంశాలపై కూడా ఇరాన్ సుముఖత చూపిస్తోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. అయితే, ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదురుతుందన్న గ్యారెంటీ లేదని ఆయన హెచ్చరించారు.

# ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం.. 21 మంది సజీవ దహనం

ఢిల్లీ: ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 21 మంది సజీవ దహనమయ్యారు. అనేక మందికి తీవ్ర గాయాలయ్యాయి. 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు 40 మందిని కాపాడారు. మాలవీయనగర్‌లోని లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో ఉదయం 9 గంటల సమయంలో మంటలు చెలరేగుతున్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు షార్ట్ సర్క్యూటే కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స కోసం రూ.50 వేలు అందజేస్తామన్నారు.

## తెలంగాణకు వర్ష సూచన..
# 18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం ఉండనుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండతో కలిపి మొత్తం 18 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు 'ఆరెంజ్' అలర్ట్ ప్రకటించారు. ఈ భారీ వర్షాలతో పాటు బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరోవైపు, దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు రేపటిలోగా కేరళ, తమిళనాడు తీరాలను తాకనున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న రాత్రి నుంచే పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురిసింది. రాబోయే రెండు రోజులు మరిన్ని భారీ వర్షాల సూచన ఉన్నందున, ముఖ్యంగా రైతులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# 2027 గోదావరి పుష్కరాలు చరిత్రలో నిలిచిపోవాలి

అమరావతి: 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రుల కమిటీ, ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని, ఇది యాత్రికులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు ఉన్న ప్రాంతాన్ని 'అఖండ గోదావరి కారిడార్'గా అభివృద్ధి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అభివృద్ధి చేసే అన్ని మౌలిక సదుపాయాలు గోదావరి బేసిన్ ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ పుష్కరాలతో రాజమహేంద్రవరం ఒక ప్రధాన మహానగరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో మొత్తం 525 ఘాట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పుష్కరాలకు దాదాపు 9.95 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం రహదారి, రైల్వే ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి పెట్టాలని, పుష్కర ఘాట్లకు క్రమపద్ధతిలో నంబర్లు కేటాయించాలని ఆదేశించారు. ప్రత్యేక రైళ్లు, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన క్షేత్రస్థాయి పర్యటన సిఫార్సులను కూడా ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. జూన్ 24 నాటికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని, ఆ తర్వాత పుష్కరాలకు అధికారికంగా కౌంట్‌డౌన్ ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు.

# కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి

మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర కూడా ఉన్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎంగా పరమేశ్వర ప్రమాణ స్వీకారం చేశారు. డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారానికి ముందు పీఠాధిపతుల ఆశీర్వాదం తీసుకున్నారు. డీకే శివకుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తదితరులు హాజరయ్యారు.

### ప్రమాణ స్వీకారం చేసినవారు

డీకే శివకుమార్ , జీ పరమేశ్వర్, కె హెచ్ మునియప్ప, కె జె జార్జ్, ఎం బీ పాటిల్, రామలింగ రెడ్డి, సతీశ్ జరకిహోళి, కృష్ణ బైరెగౌడ, ప్రియాంక్ ఖర్గే,యూటీ ఖాదర్, ఈశ్వర్ ఖండ్రే,యతీంద్ర సిద్ధరామయ్య, బైరతి సురేశ్, శరణ ప్రకాశ్ పాటిల్, లోక్ భవన్‌లో ప్రమాణ స్వీకారం నేపథ్యంలో డీకే శివకుమార్ నివాసం బయట భద్రతను కట్టుదిట్టం చేశారు. శివకుమార్‌ను అభినందిస్తూ నగరమంతా అభిమానులు పోస్టర్లు ఏర్పాటు చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి బాధ్యతల నుంచి తప్పుకున్న సిద్ధరామయ్యకు శివకుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముందే కాంగ్రెస్‌లో కీలక బాధ్యత లభించింది. ఆయనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా నియమించారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న డీకే శివకుమార్ తన తల్లి గౌరమ్మను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా, కర్ణాటకలో దీర్ఘకాలంగా సాగిన పోరు తర్వాత డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో 2023 మేలో అధికారంలోకి వచ్చింది.

### సోనియా గాంధీ సందేశం

డీకే శివకుమార్‌కు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. "అందరినీ కలుపుకుని ముందుకు సాగండి. మీరు కర్ణాటకకు విజయవంతంగా నాయకత్వం వహిస్తారనే సంపూర్ణ విశ్వాసం నాకు ఉంది. మీ కొత్త బాధ్యతను సమర్థంగా నిర్వహించండి" అని ఆమె చెప్పారు. అలాగే, పలువురు ప్రముఖులు డీకే శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.60 వేల కోట్ల భూములు స్వాధీనం

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం. శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల ఏర్పాటు పనులు ప్రారంభిస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి రూ.లక్ష కోట్ల జీరో వడ్డీ రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే రూ.60 వేల కోట్ల రుణాలను పంపిణీ చేశాం. రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. కొత్తగా ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోదాములు, రైస్ మిల్లులు ఏర్పాటుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు 8 వేల స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశాం..'అని ముఖ్యమంత్రి తెలిపారు.

13 నెలల్లోనే 1.2 లక్షల ఇళ్లు.. 'రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని గతేడాది ఫిబ్రవరిలో ప్రారంభించి 13 నెలల్లోనే లక్షా 20 వేల ఇళ్లను పూర్తి చేశాం. సెప్టెంబర్ 17 నాటికి మిగతా 2 లక్షల ఇళ్లూ పూర్తి చేస్తాం. రెండో విడతగా క్యూర్ పరిధిలో లక్ష, మిగిలిన ప్రాంతాల్లో 2.5 లక్షలు కలిపి మొత్తం 3.5 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లనూ రెండో విడతలో పూర్తి చేయాలని నిర్ణయించాం. 15.12 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసి 3.38 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. స్కిల్డ్ వర్కర్లకు 25.9 శాతం, అన్ స్కిల్డ్ వర్కర్లకు 34.95 శాతం కనీస వేతనాలు పెంచాం. తెలంగాణ పోరాట యోధులను గుర్తించడానికి కమిటీని నియమించాం. త్వరలో ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అమలు చేయనున్నాం. రాష్ట్రాన్ని 2034 నాటికి ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రైజింగ్ -- 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకటించాం. 'తెలంగాణ భూమి నైసర్గిక స్వరూపం అన్ని రకాల పంటలు పండించడానికి అనుకూల క్షేత్రం. రైతులు కొన్ని పంటలకే పరిమితం కాకుండా అన్ని రకాల పంటలు, కూరగాయలు, పండ్లు పండించి తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాలి..'అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలోనే కాదు.. ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన స్వప్నమని చెప్పారు. '2025--26లో 236.87 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. రెండున్నరేళ్లలో ధాన్యం కొనుగోళ్లకు రూ.82,840 కోట్లు ఖర్చు చేశాం. యాసంగిలో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.11,903 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. 10 వేల మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం. దేశంలో యాసంగిలో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60% కావడం గర్వకారణం. యాసంగిలో 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 4 లక్షల ఎకరాల్లో జొన్న సాగుతో రైతులు చరిత్ర సృష్టించారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..'అని సీఎం చెప్పారు.

## విశాఖ ఫార్మా, వ్యవసాయ ఎగుమతిదారులకు
# ప్రత్యేక రుణాలు అందించాలి

మొదటి పేజి తరువాయి

భారత బ్యాంకింగ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రిటైల్ రంగాలకు విస్తరించాలని కోరారు. పాశ్చాత్య ప్లాట్‌ఫారమ్‌లకు ఇది ఒక సురక్షితమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, దేశంలోని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) నెట్‌వర్క్ భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు, స్బేర్‌బ్యాంక్ యొక్క అత్యాధునిక వాయిస్ రికగ్నిషన్, బయోమెట్రిక్ యాంటీ-ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను భారత బ్యాంకింగ్ వ్యవస్థలో ఇంటిగ్రేట్ చేయడానికి సాంకేతిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. భారత్‌లో కొనసాగుతున్న స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా మున్సిపల్ కార్యకలాపాలను మెరుగుపరచడానికి స్బేర్‌బ్యాంక్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్, స్మార్ట్ ట్రాన్సిట్ సర్వైలెన్స్ వంటి డిజిటల్ పరిష్కారాలను అందించాలని లోకేష్ సూచించారు. ప్రపంచస్థాయి సాఫ్ట్‌వేర్, ఏఐ ఇంజనీర్లను వేగంగా తీర్చిదిద్దేందుకు స్బేర్‌బ్యాంక్ యొక్క ప్రత్యేక శిక్షణా విధానమైన 'స్కూల్ 21' కోడింగ్ అకాడమీలను భారత్‌లోని ప్రధాన విద్యా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా, వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలోని ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారుల సౌలభ్యం కోసం రూపాయి-రూబుల్ వాణిజ్యానికి అనుమతులు ఇవ్వడంతో పాటు, వ్యవస్థీకృత రుణాలు అందించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్ సానుకూలంగా స్పందించారు. భారత్‌లో తమ కార్యకలాపాలను వివరిస్తూ, న్యూఢిల్లీలోని కార్యాలయం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్య ఫైనాన్స్, కార్పొరేట్ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. బెంగళూరులోని తమ ఐటీ హబ్, రూపాయి-రూబుల్ వాణిజ్య లావాదేవీలకు సమన్వయ కేంద్రంగా పనిచేస్తోందని చెప్పారు. న్యూఢిల్లీ, ముంబైలోని తమ శాఖలు వ్యూహాత్మక వాణిజ్య కారిడార్లలో మౌలిక సదుపాయాల పెట్టుబడులకు గేట్‌వేలుగా ఉన్నాయని వివరించారు. మంత్రి లోకేష్ చేసిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని యెఫిమోవ్ హామీ ఇచ్చారు. మాస్కో కేంద్రంగా పనిచేస్తున్న స్బేర్‌బ్యాంక్, రిటైల్ బ్యాంకింగ్‌తో పాటు క్లౌడ్ సేవలు, కృత్రిమ మేధ (ఏఐ) రంగాల్లో విస్తరించిన భారీ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రిటైల్, 35 లక్షల కార్పొరేట్ ఖాతాదారులను కలిగి ఉన్న ఈ బ్యాంకు, 12,000 శాఖలతో ప్రతిరోజూ 8 కోట్ల మంది డిజిటల్ వినియోగదారులకు సేవలందిస్తోంది.

## ఆరోగ్యమే అసలైన సంపద..
# జీవనశైలి మార్చుకోవాలి

మొదటి పేజి తరువాయి

గతంలో హైదరాబాద్‌లో హెల్త్ టూరిజాన్ని ప్రోత్సహించిన విధంగానే రాబోయే రోజుల్లో ప్రపంచ నలుమూలల నుంచి రోగులు అమరావతికి వచ్చి చికిత్స పొందే పరిస్థితిని కల్పిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గుంటూరులో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. గుంటూరులో 600 పడకలతో, 32 విభాగాలతో అత్యాధునిక వసతులతో లలితా ఆసుపత్రిని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా, దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా ఆధునిక ఎమ్ఆర్ఐ స్కాన్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. "ఒక బ్రాండ్‌కు విలువలు, ప్రజల్లో విశ్వసనీయత తోడైతే దానికి తిరుగుండదు. దశాబ్దాలుగా వైద్య రంగంలో ఉన్న లలితా గ్రూప్ అందుకు నిదర్శనం" అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని సమూలంగా మారుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు 'సంజీవని' ప్రాజెక్టును తీసుకొచ్చాం. దీని ద్వారా ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు నిర్వహిస్తాం. వ్యాధి రాకముందే గుర్తించడం (ప్రిడిక్టివ్), రాకుండా నివారించడం (ప్రివెంటివ్), వచ్చాక నయం చేయడం (క్యూరేటివ్) అనే త్రిముఖ వ్యూహంతో పనిచేస్తాం. ఇంటి వద్దకే వచ్చి 42 రకాల వైద్య పరీక్షలు చేస్తాం" అని వివరించారు. రాష్ట్రంలో 'యూనివర్సల్ హెల్త్ పాలసీ'ని అమలు చేసి, ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్యమే అసలైన సంపద అని, ఆరోగ్యకరమైన పౌరులే సంపన్న దేశాన్ని నిర్మిస్తారని చంద్రబాబు అన్నారు. మంచి ఆహారం, వ్యాయామం, యోగా, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. "మన వంటిల్లే మన ఫార్మసీ. మనం తినే ఆహారమే మనకు రక్ష. కానీ ఈ రోజుల్లో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారకాల వాడకం పెరిగిపోయింది," అని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యం విక్రయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని ఆసుపత్రులు కట్టినా, ప్రజల జీవనశైలిలో మార్పు రానంత వరకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం కాదని హితవు పలికారు.

# తెలంగాణ నాలుగు కోట్ల మంది జాగీర్

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అయితే, ఇక్కడికి ఎవరైనా రావొచ్చని స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణకు వస్తే అడ్డుకుంటామని ఎవరూ చెప్పలేదని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ఆవిర్భావం రోజు హైదరాబాద్‌లో సభ పెడతానంటే ఎలా? అని ప్రశ్నించారు. "తెలంగాణ మీ అయ్య జాగీరా?" అంటూ మంగళవారం పవన్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రాంతీయవాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదం అన్న పవన్ వ్యాఖ్యలను కేటీఆర్ తప్పుబట్టారు. మద్రాస్ నుంచి వేర్పాటు కోసం ఆత్మబలిదానం చేసిన పొట్టి శ్రీరాములుది కూడా ప్రాంతీయవాదమేనా అని ప్రశ్నించారు. తెలంగాణకు వస్తున్న అనేక పరిశ్రమలను ప్రధాని మోదీ తన స్వరాష్ట్రం గుజరాత్‌కు తరలించుకుపోతున్నారని కేటీఆర్ ఈ సందర్భంగా ఆరోపించారు. "జాతీయవాదం ముసుగులో మోదీ చేస్తున్న ఆర్థిక ప్రాంతీయవాదాన్ని ఏమంటారు?" అని ప్రశ్నించారు. దేశంలో ఎవరైనా ఎక్కడైనా పార్టీ పెట్టుకోవచ్చని కేటీఆర్ అన్నారు. అలాగే ఎక్కడైనా పోటీ చేసే హక్కు ఉందని తెలిపారు. జనసేన కొత్తగా పోటీ చేసేదేముందని.. 2018, 2023లో జనసేన తెలంగాణలో పోటీ చేయలేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదన్న పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. అదే వ్యక్తి మళ్లీ తెలంగాణకు వ్యతిరేకం కాదంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణకు 'ఓజీ' కేసీఆర్ అని.. ఇంకెవ్వరూ అవసరం లేదన్నారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని కేటీఆర్ అన్నారు. సోదరుడిగా ఇంటికొస్తే బిర్యానీ పెడతామని వ్యాఖ్యానించారు. సినీ నటుడిగా, కళాకారుడిగా అభిమానిస్తాం. కానీ, సెక్రటేరియట్‌లోకి వచ్చి పెత్తనం చేస్తామంటే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## తెలంగాణ ఎన్నారైలకు అలర్ట్ ఓటర్ ఐడీకి
# మొబైల్ నంబర్ లింక్ తప్పనిసరి!

హైదరాబాద్ : హైదరాబాద్ సహా తెలంగాణకు చెందిన ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) తమ ఓటర్ ఐడీకి మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా లింక్ చేసుకోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. జూన్ 15 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) నేపథ్యంలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. మొబైల్ నంబర్ లింక్ లేకపోతే, ఎన్నారైలు ఆన్‌లైన్‌లో తమ వివరాలను సమర్పించడం సాధ్యం కాదని, ఓటర్ల జాబితాలో చేరడంలో ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులు తెలిపారు. ఎన్నారైలు తమ మొబైల్ నంబర్‌ను లింక్ చేయడానికి ఈసీఐ అధికారిక పోర్టల్ ఊశీవతీం.వఎఱ.స్త్రశీఙ.ఱఅ ను సందర్శించాలి. అక్కడ ఫారం 8 (ప్రస్తుత ఓటర్ల జాబితాలో వివరాల సవరణ)ను పూర్తి చేయాలి. మొబైల్ నంబర్ నమోదు చేశాక వచ్చే ఓటీపీతో ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ఓటర్ ఐడీ కార్డులో ఉన్న పేరు, ఆధార్ కార్డులో ఉన్న పేరు ఒకేలా ఉండటం తప్పనిసరి అని, ఫారం సమర్పించేటప్పుడు ఆధార్ అథెంటికేషన్ అవసరమని అధికారులు నొక్కిచెప్పారు. తెలంగాణలో జరగనున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌ను రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. దీని ప్రకారం, జూన్ 15 నుంచి 24 వరకు ఓటర్ల జాబితా రూపకల్పన, జూన్ 25 నుంచి జూలై 24 వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతుంది. అభ్యంతరాలను ఆగస్టు 30 వరకు స్వీకరించి, అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ, తమ ఓటు హక్కును కాపాడుకోవాలనుకునే ప్రవాస భారతీయులకు ఈ ప్రక్రియ చాలా కీలకం. నిర్ణీత గడువులోగా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవడం ద్వారా వారు తమ రాష్ట్రంలోని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములుగా కొనసాగవచ్చు.

# సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

హైదరాబాద్: తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## నెహ్రూ రికార్డు బద్దలు.. సుదీర్ఘకాలం
# పాలించిన ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్ర!

ఢిల్లీ: భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో అరుదైన మైలురాయిని అందుకోనున్నారు. దేశంలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానిగా జూన్ 10న ఆయన సరికొత్త రికార్డు సృష్టించనున్నారు. స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న దశాబ్దాల నాటి రికార్డును మోదీ అధిగమించనున్నారు. 2014 మే 26న తొలిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన మోదీ.. జూన్ 10 నాటికి వరుసగా 4,399 రోజుల పాలనను పూర్తి చేసుకోనున్నారు. దేశంలో మొదటి సాధారణ ఎన్నికల తర్వాత 1952 మే 13న నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 1964 మే 27న మరణించే వరకు వరుసగా 4,398 రోజుల పాటు ఆ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును మోదీ దాటనున్నారు. అంతకుముందు 2025 జులై 25న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేరిట ఉన్న 4,077 రోజుల నిరంతరాయ పాలన రికార్డును మోదీ దాటేశారు. నెహ్రూ కాలంతో పోలిస్తే ప్రస్తుతం దేశ జనాభా, ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. తొలి సాధారణ ఎన్నికల సమయంలో దేశ జనాభా 34 కోట్లుగా ఉండగా ఓటర్లు 17 కోట్లు మాత్రమే. మోదీ ప్రధాని అయ్యే నాటికి జనాభా 131 కోట్లకు చేరి ప్రస్తుతం 146 కోట్లు దాటింది. అలాగే 1952 ఎన్నికల్లో కేవలం 53 పార్టీలు పోటీ చేయగా.. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి పోటీ చేసిన పార్టీల సంఖ్య ఏకంగా 744కు చేరింది. నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన ఏకైక ప్రధానిగా మోదీ నిలిచారు. కాంగ్రెసేతర ప్రధానిగా వరుసగా రెండుసార్లు పూర్తి మెజారిటీ సాధించిన రికార్డు కూడా ఆయనదే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా కలిపి అత్యధిక కాలం (8,930 రోజులకు పైగా) అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధిగా ఇప్పటికే మోదీ రికార్డు సృష్టించారు.

# గొడ్డలి పార్టీకి విధ్వంసం తప్ప ఏమీ చేతకాదు

అమరావతి: ప్రత్యర్థి పార్టీకి విమర్శలు, విధ్వంసం తప్ప మరేమీ చేతకాదని, వారిని గొడ్డలి పార్టీగా అభివర్ణిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. ఆరోగ్యకరమైన రాజకీయాలు చేయలేని వారిని ప్రజలే బహిష్కరించాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ నియామకాలపై వస్తున్న విమర్శలపై చంద్రబాబు స్పందిస్తూ, "డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీకి టీడీపీ ఒక బ్రాండ్. అధికారంలోకి రాగానే తొలి సంతకంతో పారదర్శకంగా నియామకాలు చేపట్టాం. స్పోర్ట్స్ కోటాపై కనీస అవగాహన లేకుండా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కేటగిరీలు నిర్ణయించి ఉద్యోగాలు ఇచ్చాం" అని వివరించారు. కొందరు తమ పేటీఎం బ్యాచ్‌ల ద్వారా ప్రభుత్వంపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలు ఏ అంశంపైనైనా మాట్లాడే ముందు అధ్యయనం చేయాలని హితవు పలికారు. "యోగాంధ్ర కార్యక్రమం కోసం రూ.10 కోట్లు కేటాయిస్తే దానిపైనా విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏ నిర్మాణాత్మక నిర్ణయం తీసుకున్నా బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన జరిగి 12 ఏళ్లు గడిచిపోయిందని, ఈ సమయంలో ప్రజలకు ఎవరు మంచి చేశారో అందరికీ తెలుసని చంద్రబాబు అన్నారు. అనవసర వివాదాలు సృష్టించడం మానుకుని, ప్రజలకు మేలు చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడాలని ఆయన సూచించారు.

# తెలంగాణపై నా నిబద్ధత ఈనాటిది కాదు: పవన్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధనపై తన నిబద్ధత ఈ మధ్యే మొదలైంది కాదని జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ యువరాజ్యం విభాగానికి నాయకత్వం వహిస్తున్నప్పుడు.. ఉస్మానియా విద్యార్థి నేతలు, గద్దర్‌తో కలిసి తెలంగాణ సామాజిక న్యాయసభలో పాల్గొన్నానని తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. వైఎస్ఆర్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న సమయంలో.. తాను తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు బహిరంగంగా మద్దతు తెలిపానన్నారు. 'సామాజిక తెలంగాణ' కోసం గట్టిగా పిలుపునిచ్చినట్లు తెలిపారు. నాటి తన నిర్ణయమే తెలంగాణ పట్ల తనకున్న అచంచల నిబద్ధతకు నిదర్శనమని స్పష్టం చేశారు.

## వాట్సప్ కాల్స్ రికార్డ్ అవాస్తవం..
# సోషల్‌మీడియా పోస్ట్‌పై సజ్జనర్

హైదరాబాద్: వాట్సప్ కాల్స్ రికార్డ్ అవుతున్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని హైదరాబాద్ సీపీ సజ్జనర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో విస్తృతంగా సర్క్యులేట్ అవుతున్న ఈ సందేశం పూర్తిగా అవాస్తవమన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకు కొందరు ఆకతాయిలు ఇలా చేస్తున్నారని తెలిపారు. బాధ్యతగల పౌరులుగా ఇటువంటి ఫేక్ వార్తలను నమ్మొద్దని, ఎవరికీ షేర్ చేయొద్దని సూచించారు. తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇదే విషయమై గతంలో పలుమార్లు అప్రమత్తం చేశామని, అయినా కొందరు ఉద్దేశపూర్వకంగా దీన్ని షేర్ చేస్తున్నారని మండిపడ్డారు.

పోస్ట్‌లో ఏముందంటే?


వాట్సప్, ఇతర సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిఘా పెట్టనుందని ఓ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లుకొడుతోంది. 'ఇటీవల పరిణామాల దృష్ట్యా రేపటి నుంచి వాట్సప్, ఫోన్ కాల్ నియమాలు అమల్లోకి రానున్నాయి' అనేది ఆ పోస్ట్ సారాంశం. అన్ని కాల్స్ రికార్డు చేస్తారని, వాట్సప్, ఫేస్‌బుక్, ట్విటర్, ఇతర అన్ని సామాజిక మాధ్యమాలపై పర్యవేక్షణ ఉంటుందని ఆ పోస్టులో ఉంది. పలు సందర్భాల్లో ఇదే తరహా సందేశాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ వచ్చాయి. అందువల్ల ఇలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## మేలో రికార్డు స్థాయిలో
# 1.21 కోట్ల శ్రీవారి లడ్డూల విక్రయం

తిరుమల: ఈ ఏడాది మే నెలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మొత్తం 1.21 కోట్ల లడ్డూలను విక్రయించినట్లు తితిదే వెల్లడించింది. 2024 మే నెలలో 1.01 కోట్లు, 2025 మే నెలలో 1.10 కోట్ల లడ్డూలను విక్రయించగా.. ఈసారి సంఖ్య మరింత పెరిగింది. రోజుకు సగటున 4.08 లక్షల లడ్డూలను తయారు చేసింది. లడ్డూల తయారీకి తితిదే రోజువారీగా 68 టన్నుల ముడి పదార్థాలను వినియోగిస్తోంది. ఇటీవలి కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి మరింత మెరుగుపడటంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత, సంప్రదాయం, భక్తి భావనల సమ్మేళనంగా నిలిచే శ్రీవారి లడ్డూ ప్రసాదం తిరుమల మహత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెబుతోంది.

## జె.పోతారంలో ఘనంగా శ్రీ బీరప్ప - కామరతి దేవతల కల్యాణ మహోత్సవం

**కాశీ రామక్క కథ మహోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులురాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కురుమ సంఘం ప్రత్యేక పూజలు**



అక్కన్నపేట, 03 జూన్ 2026 : శుభోదయ:సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం జె.పోతారం గ్రామంలో శ్రీ బీరప్ప - కామరతి దేవతల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం నాడు దేవతల కల్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, అందులో భాగంగా మంగళవారం నాడు కురుమ సంఘం ఆధ్వర్యంలో 'కాశీ రామక్క కథ మహోత్సవం' ఏర్పాటు చేశారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మొత్తం 10 రోజుల పాటు సాగే ఈ పూజా కార్యక్రమాలలో స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని స్వామివార్ల కృపకు పాత్రులవుతున్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పోసాన్‌పల్లి గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల రాయుడు హాజరై, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైనా మాట్లాడుతూ కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప, కామరతి దేవతల అనుగ్రహంతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ సంస్కృతిని, భక్తిభావాన్ని చాటిచెప్పే ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో కంచు రాజు, కంచు సదానందం, జడ మహేష్, అశోకు కురుమలతో పాటు కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రముఖులు, జె.పోతారం గ్రామ కురుమ సంఘం సభ్యులు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, క్యూలైన్లు వంటి అన్ని ఏర్పాట్లను పక్కాగా పర్యవేక్షించారు.

## 8 న రైతు భరోసా, పంటల భీమా కై కలెక్టరేట్ ముట్టడి : భాగం హేమంతరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: జూన్ 15 లోపు రైతు భరోసా, పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలని పెరిగిన కాంప్లెక్స్ ధరలు తగ్గించాలి, యాప్ ద్వారా ఇచ్చే యూరియా విధానం రద్దు చేయాలి, రెండు లక్షల పైనున్న రుణమాఫీ అమలు చేయాలి, నకిలీ విత్తనాలు, క్రిమసంహారక మందుల సరఫరా ను అరికట్టాలి, కొనుగోలు చేసిన మొక్కజొన్న ల గోగెసంచు ట్రాన్స్పోర్ట్ డబ్బులు కూడా వెంటనే ఇవ్వాలి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు ఈనెల 8 న జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో మిడికంటి వెంకటరెడ్డి అధ్యక్షన జరిగిన జిల్లా రైతు సంఘ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలో వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఏర్పడే ప్రమాదం ఉందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న కాలంలో వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు రైతు సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, మాజీ జడ్ పి టి సి దొండపాటి రమేష్, జిల్లా నాయకులు భాగం ప్రసాద్, మామిడి సుదర్శన్ రెడ్డి, పుచ్చకాయల సుధాకర్, వెన్నం భాస్కర్, పావులూరి మల్లికార్జున్, రామకోటి, దొబ్బల కృష్ణ, కొండ రామకృష్ణ, వెంకట నరసయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తొటపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదినశీ సందర్భంగా



నేటి శుభోదయ,:మండల పార్టీ పట్టణ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఇట్టి ప్రజా నాయకుడు హరీష్ రావు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు ఇట్టి కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న పెద్దగోళ్ల ఆంజనేయులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి మండల పట్టణ కార్యదర్శిలు అరేపొద్దీన్ వీరేశం యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ నాని కౌన్సిలర్లు విజయ్ నాసిర్ సోము కళింపటేల్ రాజా మాజీ ఎంపీటీసీ పెద్ద గొల్ల సత్యనారాయణ సుధాకర్ అహ్మద్ శివకుమార్ సర్పంచులు దొంత కిష్టయ్య సంతోష్ గౌడ్ మునిగే నవీన్ కిష్టారెడ్డి ప్రమోద్ నవీన్ కుమార్ మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి సల్లావుద్దీన్ పెద్దగొల్ల శ్రీహరి సత్యం మాజీ కౌన్సిలర్ మోబిన్ నాయకులు అక్బరుషన్ కాజా హాజీ పాండు నాయక్ చిన్న జానీమియా మల్లేశం జామ్ సుభాష్ శంభుప్రసాద్ సర్వేష్ కిరణ్ మురళి రమేష్ రాందాస్ సుబ్రహ్మణ్యం రాములు తదితర నాయకులు పాల్గొన్నారు

## ప్రచఈవీఎంల గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 03, (నేటి శుభోదయ),భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ఆర్‌డీఓ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎంల గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీలో గోడౌన్ భద్రతా ఏర్పాట్లు, ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతా పరిస్థితులను పరిశీలించారు.ముందుగా గోడౌన్ సీల్‌ను పరిశీలించిన కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో సీల్‌ను తెరిపించి గోడౌన్‌లోకి ప్రవేశించారు. అనంతరం ఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించి, తనిఖీ అనంతరం తిరిగి గోడౌన్‌కు సీల్ వేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఈవీఎంల భద్రత విషయంలో అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని సంబంధిత అధికారులు, భద్రతా సిబ్బందికి ఆదేశించారు. అలాగే సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, నిఘా వ్యవస్థను పరిశీలించారు.తనిఖీ అనంతరం గోడౌన్ తనిఖీ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, బిజెపి జె. మోహన కృష్ణ, టిఆర్ఎస్ అనుదీప్ ఎస్, అమ్ ఆద్మీ పార్టీ రాంబాబు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, అశోక్,భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం - 21 మంది మృతి, 30 పైగా మందికి గాయాలు




న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' ఉంది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.మంటల్లో చిక్కుకుని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా జనం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరావాల్సి ఉంది.

- అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు 54 వ జన్మదిన వేడుకలు

**బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో**




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా హరీష్ రావు 54వ జన్మదిన వేడుకలు సదాశివపేట పట్టణము, సదాశివపేట మండలంలోని వార్డులు గ్రామాల నుండి 400 బైక్ లతో సుమారు ర్యాలీ నిర్వహించడం జరిగినది స్థానిక బసవేశ్వర మందిరం నుండి ప్రారంభించిన బైక్ ర్యాలీ మహబూబ్ పాషా దర్గాలో హరీష్ రావు జన్మదిన సందర్భంగా దువా చేయడం జరిగినది, అక్కడినుండి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది, బస్టాండ్ వద్ద ధూమ్ దాం పాటల ప్రోగ్రాం,అన్నదాన కార్యక్రమం,54కేజీల భారీ కేక్ కటింగ్ చేయడం జరిగినది, ఈ సందర్భంగా వక్తలు గా శివరాజ్ పాటిల్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ పట్నం మాణిక్యం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు , మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ హకీమ్ గార్లు మాట్లాడుతూ మొట్టమొదటి భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా, ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రాజెక్టులు, మిషన్ భగీరథ నీళ్లు, కెసిఆర్ కిట్లు, కళ్యాణ లక్ష్మి,



24 గంటల విద్యుత్ తదితర పథకాల అమలులో హరీష్ రావు గారిది ఎనలేని పాత్ర అని, వారు సదాశివపేట అభివృద్ధికి నిధులను కేటాయించారని, వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, సర్వమత ప్రార్థన చేసి అందరూ ఆ భగవంతుని వేడుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, కోడూరి అంజయ్య, తెలంగాణ ఉద్యమకారులు మల్లా గౌడ్, అమరేందర్ రెడ్డి, మన్సూర్, కౌన్సిలర్ సాతానిశ్రీశైలం, విద్యాసాగర్ రెడ్డి, ఇంద్రమోహన్,ప్రకాష్,రామా గౌడ్,సెమీ,అవినాష్, సత్యనారాయణ,బరాడి శివ,మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

**ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను ది సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 03, (నేటి శుభోదయ),రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించడం, గ్రామాలు, వార్డుల స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టడం లక్ష్యంగా గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలాల పరిధిలోని గ్రామాలను నాలుగు క్లస్టర్లుగా, మున్సిపాలిటీల పరిధిలోని వార్డులను కూడా క్లస్టర్లుగా విభజించి ప్రణాళికాబద్ధంగా సభలను నిర్వహించాలని సూచించారు.గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజలకు వానాకాల సన్నద్ధత, పారిశుధ్య నిర్వహణ, అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, చెరువులు మరియు జల వనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కల నాటకం మరియు సంరక్షణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, వార్డులో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల భాగస్వామ్యం తో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, పంటల మార్పిడి విధానం, ఎరువుల సమతుల వినియోగం, ఫార్మా రిజిస్ట్రేషన్, వానాకాల సాగుకు సంబంధించిన సూచనలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా జనగణన కార్యక్రమం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని అన్నారు .విద్యుత్, నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన సేవలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సభల్లో విస్తృతంగా వివరించాలని ఆదేశించారు. ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ముందస్తుగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.గ్రామ, వార్డు సభలకు ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, సభల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించేందుకు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు గ్రామ, వార్డు సభలను సమర్థవంతమైన వేదికలుగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.

## ఎలిమినేడు లో పలురోడ్డు సమస్యలు పరిష్కారం

**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంకాల శేఖర్ రెడ్డి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి 3:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడులో చాలా సంవత్సరాల నుండి ఉన్న రోడ్డు సమస్యకి పరిష్కారం లభించింది.జినుకుంట్ల సత్తయ్య,కొట్టముల శ్రీనివాస్ ఇంటి మధ్యలో ఉన్న రోడ్డు మూసివేయడంతో చాలా సంవత్సరాలుగా ప్రజలకు రాక పోకలకి చాలా ఇబ్బంది జరిగింది.ఇట్టి సమస్యనిఎంమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంకాల శేఖర్ రెడ్డి కురుమ యాదవ సంఘం అధ్యక్షుడు ఇక్కే మహేందర్ ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలని కూర్చోబెటి సమస్యని పరిష్కరించి, రోడ్డు తీయడం జరిగింది. ఈ రోడ్డు తియ్యడంతో గ్రామస్థులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు తీయడానికి సహకరించిన జినుకుంట్ల సత్తయ్య కొట్టముల శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల యాదగిరి,ఇక్కే చంద్రయ్య,పట్నం బీరప్ప, సత్తయ్య,అరిగే జంగయ్య, కొట్టముల మల్లయ్య, చిట్టె బాల్రాజు,గుర్జానీ మాధవశేఖర్, అంజయ్య ,కొట్టముల శ్రీశైలం, రావుల రంజిత్, పట్నం శివశంకర్, ఐలయ్య, శ్రీనివాస్ టోనీ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం

**ఇంచార్జ్ తోపాజి అనంత కిషన్**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై మాట్లాడటం జరిగింది కొత్త కమిటీలు మరియు కార్యకర్తల సమస్యలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమానికి కొత్తగా నిర్మించబడ్డ ఇంచార్జ్ తపాజి అనంత కిషన్ రావడం జరిగింది కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడంపై మాట్లాడడం జరిగింది అనంతరం పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఇది కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ శ్రీహరి బ్లాక్ ప్రెసిడెంట్ సిద్దన్న పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ మాజీ వైస్ చైర్మన్ పిల్లోడు విశ్వనాథం కౌన్సిలర్ శంకర్ గౌడ్ అరుణ్ నర్సింలు మాజీ బీసీ రాష్ట్ర డైరెక్టర్ పట్నం సుభాష్ మైనార్టీ నాయకులు వసీం చోటు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు డైరెక్టర్లు కోఆప్షన్లు మహిళా నాయకులు వివిధ అనుబంధ సంస్థ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావు సేవలు చిరస్మరణీయం

**మధిరలో ఘనంగా జన్మదిన వేడుకలు.ఆసుపత్రి రోగులకు పండ్లు, మజ్జిగ పంపిణీ మధిర లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.34 కోట్లు మంజూరు చేయడంలో హరీష్ రావు కీలక పాత్ర పోషించారు.-లింగాల కమల్ రాజు**



రాథోడ్, మధిర, జూన్ 3:మాజీ రాష్ట్ర మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మధిరలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వంలో మధిర ప్రజల చిరకాల కోరిక అయిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.34 కోట్లు మంజూరు చేయడంలో హరీష్ రావు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ అభినందనీయమన్నారు.ఆరోగ్య, ఆర్థిక శాఖల్లో తనదైన ముద్ర వేసిన హరీష్ రావు రాష్ట్ర పరిస్థితులపై సమగ్ర అవగాహన కలిగిన నాయకుడని కొనియాడారు.కార్యక్రమంలో బిక్కి కృష్ణప్రసాద్, పల్లపోతు వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, యన్నంశెట్టి అప్పారావు, అరిగే శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, తాళ్లూరి హరీష్ బాబు, అబ్బూరి రామన్, ఇక్బాల్, వంకాయలపాటి నాగేశ్వరరావు, భువనగిరి నారాయణరావు, ఆళ్ల నాగబాబు, గద్దల స్వామి, సత్యనారాయణ రెడ్డి, చిదిరాల రాంబాబు, శ్రీను, దిల్ కుమార్, కాకుమాను కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 108 సేవల మాదిరిగా మాజీ మంత్రి హరీశ్ రావు సేవలు

**చింత ప్రభాకర్ సంగారెడ్డి**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:హరీశ్ రావు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, ప్రభుత్వం ఆసుపత్రి లో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో , సదాశివపేట లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి హరీశ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.తదుపరి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్, హరీశ్ రావు సమర్థవంతమైన నాయకుడని కొనియాడారు. అధికార పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై అదే స్థాయిలో స్పందిస్తూ పనిచేసే నాయకుడు హరీశ్ రావు అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం హరీశ్ రావు పనితీరును మెచ్చుకునే వారని అన్నారు.హరీశ్ రావు మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో పాటు మరింత మేధస్సు, శక్తిని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, డాక్టర్ శ్రీహరి, మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, వేణుగోపాలస్వామి, సునీల్ జై, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకారానికి ముందు తల్లి ఆశీర్వాదం తీసుకున్న డీకే శివకుమార్



కర్ణాటక, నేటి శుభోదయ ::: కర్ణాటక సీఎంగా ప్రమాణ స్వీకారానికి ముందు డీకే శివకుమార్ తన తల్లి గౌరమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తర్వాత పార్టీలకతీతంగా సీనియర్ నేతలను కలిశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య, బీజేపీ అగ్రనేత యెడియూరప్ప, మాజీ ప్రధాని దేవెగౌడలను స్వయంగా ఆహ్వానించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కనబెట్టి, అందరి అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో కలిసి పనిచేస్తానని ఈ సందర్భంగా డీకే ప్రకటించారు.

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

**-మంచాల మండలం నూతన ఎంపీడీవో అధికారి వసంతలక్ష్మి**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి**

**-ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందేలా చూడాలి**



ఇబ్రహీంపట్నం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 3:మంచాల మండలం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తననివాసంలో మర్యా దపూర్వకంగా కలిసిన మంచాల మండలం నూతన ఎంపీడీవో వసంతలక్ష్మి కాంగ్రెస్ పార్టీ మం చాల మండలం అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి ఈసందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ,మంచాల మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందేలా చూడాలని ప్రజలకు ఎలాంటి సమ స్యలు వచ్చినా పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని మంచాల మండలం మంచి ఎంపీడీవో అధికారిగా పేరు తెచ్చుకోవాలని నూతన ఎంపీడీవో అధికారి వసంతల లక్ష్మికి సూచించారు ఈ కార్యక్రమంలో మంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ డైరెక్టర్ లు వింజమూరి రాంరెడ్డి జెనిగే వెం కటేశ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెమోని మల్లేష్ ముదిరాజ్ పాలకుర్ల శేఖ ర్ గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంతటి రాజుగౌడ్ జన్మదిన వేడుక

**-వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్,**

**ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి జూన్ 3:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంతటి రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా తన నివాసానికి వెళ్లి కేక్ కట్ చేయించి శాలువతో ఘనంగా సన్మానించి రాజుగౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ఈ సందర్భంగా మాట్లా డు తూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంతటి రాజుగౌడ్ రాజకీయంగా ఇంకా ఎదిగి ప్రజాప్రతినిధి కావాలి రాబోయే రోజుల్లో వేడుకలు ప్రజాప్రతినిధి హోదాలో జరుపుకోవాలని కోరుకున్నారు ఈ కార్యక్ర మంలో ఇందిరమ్మకమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్ మానిపాటి వెంకటేష్ పల్లె శ్రీనివాస్ గౌడ్ ఎన్నుదుల మహేష్ మాడపాకుల యాదగిరి ఎన్నుదుల సురేష్ అల్లంపల్లి శ్రీనివాస్ గుప్త తది తరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ కుటుంబాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థులకు ప్రోత్సకాల అందజేత




ఖమ్మం, నేటి శుభోదయ ::: పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన టు వీలర్ మెకానిక్ ల పిల్లలకు ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రోత్సకాల బహుమతులను అందజేశారు . బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో 500ం మార్కులు సాధించిన మెకానిక్ పిల్లలకు షేక్ ఆఫ్రిద్ ,గొలుసు హర్ష వర్ధన్, అంబాటి జస్వంత్, బోజెడ్ల చరణ్ , లింగనబోయిన నిహారిక, యేసు వర్షిత లకు రూ 5000 లు చొప్పున వారికి బహుమతులు ట్రాఫిక్ ఎస్ఐ రవి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు . ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రవి మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన వారికి అభినందనలు తెలుపుతూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అభ్యసించారు మరియు యూనియన్ పట్ల, వారి సేవలు పట్ల కొనియాడారు .అదేవిధంగా ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు మాట్లాడుతూ గతంలో 26 మందికి 5000 చొప్పున 1.30 లక్షలు అందజేశారని ఇప్పుడు ఆరుగురికి రూ 30,000 లు మొత్తం కలిపి యూనియన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు రూ 1.60 లక్షలు అందజేశామని తెలిపారు. యూనియన్ లో సభ్యత్వం కలిగిన మెకానికలు అందరికీ యూనియన్ అండగా ఉంటుందని ప్రతి ఒక్క మెకానిక్ యూనియన్ లో సభ్యత్వం కలిగి ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో అప్పారావు, హమీద్, శ్రీను ,బుల్లెట్ అన్వర్ ,మురళి ,నాగేశ్వరరావు, లాలయ్య, అబ్బాస్ , శేషు, పాండు, సుభాని తదితర మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మూడవ విడత దోస్త్ అడ్మిషన్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ మూడవ దశ కొనసాగుతున్నదని ఖమ్మం ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్లకు ఈనెల 15 చివర తేదీ కావడంతో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెబ్ ఆప్షన్ల కు 16 వరకు అవకాశం ఉందని వెల్లడించారు. ఇంతకు ముందు రెండు విడతల్లో నమోదు చేసుకోలేని విద్యార్థులు మూడవ విడత లో చేసుకోవచ్చన్నారు కాగా రెండవ విడత లో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 5 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు.విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతరవివరాలకు కళాశాల దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్లో సంప్రదించాలని తెలిపారు.

# వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి

**: రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**- ఆయిల్ పామ్, ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా- ప్రత్యామ్నాయ పంటల సాగు, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలిపంట అవశేషాలకు నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవు- ఖరీఫ్ సాగు ప్రణాళికపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల**




ఖమ్మం, నేటి శుభోదయ ::: వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం తో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత వాతావరణ శాఖతో పాటు పలు అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు.జిల్లాలోని జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న డెడ్ స్టోరేజ్ నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని, పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు పేర్కొన్నారు.తక్కువ నీటి అవసరమయ్యే పంటలను రైతులు సాగు చేయాలని సూచించిన మంత్రి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు.రైతులు సాగు చేసే ప్రత్యామ్నాయ పంటల కొనుగోళ్లను కూడా ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని, మార్కెటింగ్ పరంగా పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. దేశం లోని అనేక రాష్ట్రాలు మొక్కజొన్న, జొన్న, పొద్దు తిరుగుడు, సోయాబీన్ వంటి పంటలను కొనుగోలు చేయకపోయినా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు, సోయాబీన్‌తో పాటు 65 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేసిందన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కొంత ఆలస్యం జరగడానికి డీజిల్ కొరత, బంగ్లాదేశ్ పరిస్థితుల కారణంగా గన్నీ బ్యాగుల సరఫరాలో అంతరాయం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమాలీల కొరత, లోడింగ్-అన్‌లోడింగ్ సమస్యలు వంటి పలు కారణాలు ఉన్నాయని వివరించారు.

కేంద్ర ప్రభుత్వం గిడ్డంగుల సామర్థ్యాలను పెంచకపోవడం, పాత నిల్వల సమస్యలు కూడా ప్రభావం చూపాయని తెలిపారు. అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను కాపాడటంలో తెలంగాణ ప్రభుత్వం విజయవంత మైందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉద్యాన పంటలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశం ఇప్పటికీ వంటనూనెలు, పప్పుధాన్యాలు, కూరగాయల కోసం విదేశాలపై ఆధార పడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కల్లూరు ఫ్యాక్టరీ ఈ ఏడాదిలోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగును విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.ప్రపంచ మార్కెట్ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. దేశంలో పత్తి సాగు పెద్దఎత్తున జరుగుతున్నప్పటికీ విదేశాల నుంచి పత్తి దిగుమతులు చేయడం రైతులకు నష్టం కలిగిస్తోందన్నారు. అలాగే ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించడం వల్ల దేశీయ రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. దిగుమతి సుంకాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ స్పందన లేదన్నారు.పురుగుమందుల అధిక వినియోగం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో భారత వ్యవసాయ ఉత్పత్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా మాత్రమే ప్రపంచ మార్కెట్లలో పోటీ పడగలమన్నారు. రైతులు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులు, నానో యూరియా...

# పోలవరం పరిహారంలో 'స్థానికత' మెలికతో నిర్వాసితులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**- సాంకేతిక లోపాలు, అధికారుల వైఫల్యాల భారాన్ని నిర్వాసితులపై నెడతారా- ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరిగినా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదు : పల్లపు వెంకట్ సిపిఎం**




చింతూరు, నేటి శుభోదయ ::: ఇక్కడే పుట్టాం, ఇక్కడే పెరిగాం వరదల్లో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డాం, ఇప్పుడు పరిహారం అడిగితే స్థానికత నిరూపించుకోమంటారా" అంటూ పోలవరం నిర్వాసితులు కన్నీరుమున్నీరవుతుంటే ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు వెంకట్, జిల్లా కమిటి సభ్యులు సీసం సురేష్ తీవ్రంగా ఖండించారు. పత్రికలలో వచ్చిన కథనాల ప్రకారం 2022లో వచ్చిన గోదావరి, శబరి నదుల వరదల వల్ల చింతూరు డివిజన్‌లోని 32 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. అప్పట్లో వాలంటీర్ల ద్వారా మొబైల్ యాప్ ఆధారంగా కుటుంబ వివరాల నమోదు ( ఎస్ ఇ ఎస్ సర్వే) చేశారు. కానీ, సర్వే సమయంలో ఉపాధి కోసం వలస వెళ్లిన వారిని, వరదల వల్ల తాత్కాలికంగా ఇళు వదిలి వెళ్లిన వేలాది మందిని జాబితా నుండి తొలగించారు. ఇప్పుడు విడుదల చేసిన రెండు జాబితాల్లోనూ అర్హులైన వేలాది మంది పేర్లు లేకపోవడం అధికారుల, సాంకేతిక పరిజ్ఞానం యొక్క వైఫల్యమేనని సిపిఎం స్పష్టం చేస్తోంది. 2013 భూసేకరణ చట్టం (లార్ యాక్ట్ , 2013) ఏం చెబుతోంది "భూసేకరణ, పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం - 2013" (రైట్ టూ ఫెయిర్ కాంపెన్సేషన్ అండ్ ట్రాన్సపారెన్సీ ఇన్ ల్యాండ్ యాకక్విసిషన్ , రెహబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ యాక్ట్ , 2013) ప్రకారం ముంపునకు గురయ్యే ప్రాంతంలో నివసించే ప్రతి ఒక్కరికీ (భూమి ఉన్నా లేకపోయినా, కేవలం జీవనోపాధి కోల్పోయినా) పునరావాస ప్యాకేజీ (ఆర్ ఈఆర్ ) అందించడం ప్రభుత్వ బాధ్యత. సర్వే సమయంలో నిర్వాసితుడు గ్రామంలో అందుబాటులో లేడనే ఒకే ఒక్క కారణంతో చట్టబద్ధమైన హక్కును కాలరాయడం నేరం అవుతుందని వారు అన్నారు.

లిసాంకేతిక లోపాలు -నిర్వాసితులపై శిక్షా యాప్ ఆధారిత సర్వే లోపాలు: 2022లో నెట్‌వర్క్ సరిగ్గా లేని ఏజెన్సీ ప్రాంతాల్లో వాలంటీర్ల యాప్ ద్వారా చేసిన సోషియో-ఎకనామిక్ సర్వే ( ఎస్ ఈ ఎస్ ) లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయి. బయోమెట్రిక్ లోపాలు, డేటా మిస్సింగ్, సర్వర్ డౌన్ వంటి కారణాల వల్ల వేలాది మంది డేటా ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు.భౌగోళిక సరిహద్దుల నిర్లక్ష్యం:ముంపు గ్రామాల సరిహద్దులను ( ఎఫ్ ఆర్ ఎల్ - ఫుల్ రిజర్వాయిర్ లెవెల్ ) శాస్త్రీయంగా నిర్ధారించకుండా, కేవలం ఆన్‌లైన్ డేటాను మాత్రమే నమ్ముకోవడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న అసలైన బాధ్యులకు అన్యాయం జరుగుతోంది. దరఖాస్తులను పరిశీలించడానికి 6 నెలల సమయం పడుతుందని చెప్పడం నిర్వాసితులను మానసిక క్షోభకు గురిచేయడమే అవుతుంది.'స్థానికత' నిర్ధారణకు రెవెన్యూ, పోలీస్ విచారణ ఎందుకునిర్వాసితుల స్థానికతను నిరూపించడానికి రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంతో విచారణ జరిపించాలనుకోవడం నిర్వాసితులను నేరస్థుల్లా చూడటమే. గ్రామ సభల తీర్మానాలే పరమావధిగా ఉండాలి. పంచాయతీ రాజ్ చట్టం మరియు 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో 'గ్రామసభ' సర్వోన్నతమైనది. గ్రామంలో ఎవరు ఉంటున్నారో అక్కడి ప్రజలకు, గ్రామ పెద్దలకు తెలుసు. కాబట్టి పోలీస్ విచారణలు ఆపి, గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించాలి. ప్రాజెక్ట్ డిస్‌ప్లేస్డ్ ఫ్యామిలీ (పిడిఎఫ్ ) నిర్ధారణలో మోసం:అధికారుల లెక్కల ప్రకారం కేవలం 10,883 మంది మాత్రమే పిడిఎఫ్ లో ఉన్నట్లు చూపుతున్నారు. కానీ వాస్తవంగా ముంపునకు గురవుతున్న జనాభా అంతకంటే రెట్టింపు ఉంది. ఉపాధి కొరకు వలస వెళ్లిన వారిని మినహాయించడం చట్టవిరుద్ధం. చట్టం ప్రకారం వలస వెళ్లిన కూలీలకు కూడా పునరావాసం కల్పించాలి. 2027 ఫిబ్రవరి నాటికి పునరావాస కేంద్రాలకు తరలిస్తామని చెబుతున్న అధికారులు, అంతకంటే ముందే అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనీ వారు డిమాండ్ చేశారు.జి .ఓ .ఎమ్మెస్ . నెంబర్ . 68 (లాండ్ అక్విజిషన్ ఆర్డర్) మరియు 2013 చట్టం ప్రకారం ముంపు బాధితులందరికీ ఒకే విడతగా రూ.10 లక్షల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ, సాంకేతిక లోపాలున్న యాప్ డేటాను పక్కన పెట్టి, భౌతిక పరిశీలన (ఫిసికల్ వెరిఫికేషన్ ) గ్రామ సభల ఆమోదం ద్వారా కొత్త జాబితాను తక్షణమే సిద్ధం చేయాలనీ,?దరఖాస్తుల పరిశీలన పేరుతో 6 నెలల కాలయాపన చేయకుండా, యుద్ధప్రాతిపదికన ప్రత్యేక అధికారులను నియమించి నెల రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలనీ, ?ఏ ఒక్క నిర్వాసిత కుటుంబానికి అన్యాయం జరిగినా, చింతూరు ప్రాజెక్ట్ ఆఫీస్ (ఐ టీ డి ఎ ) ముట్టడి మరియు రహదారుల దిగ్బంధనానికి సిపిఎం వెనకాడదనీ వారు హెచ్చరించారు.రాజకీయ నాయకులు, పార్టీలు, ఆదివాసి సంఘాలు, మేధావులు సర్వస్వం కోల్పోతున్న ఈ ప్రాంత ప్రజల పక్షాన నిలబడాలని సిపిఎం పిలుపునిస్తోంది. అధికారులు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి చట్ట ప్రకారం నడుచుకోవాలని డిమాండ్ చేశారు.

# ముంపు ప్రాంతాలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**ముంపు ప్రమాదాలపై ముందస్తు హెచ్చరికలు జారీ.**

**భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట...**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నేటి శు భోదయ),2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ పోలీస్ ఇరిగేషన్ మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఉండి జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే ఏజెన్సీ మండలాలలోని గ్రామాలకు చేపట్టవలసిన మౌలిక సదుపాయాల గురించి డివిజనల్ లెవెల్ సమావేశం లో ఆయన పాల్గొని శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఏడాది వరదలు తాకిడి అధికంగా ఉంటున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ముంపు ప్రాంత గ్రామాలను గతంలో మాదిరిగా గుర్తించి వారికి సంబంధించిన పునరావాస కేంద్రాలను అప్పటికప్పుడు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రధానంగా ఏడు ముంపు మండలాల గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గతంలో ఎక్కడెక్కడ పునరావాస క్రేంద్రాలను ఏర్పాటు చేశారో అదే మాదిరిగా ఇప్పుడు కూడా గుర్తించాలన్నారు. అదేవిధంగా ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దృష్టి సారించాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలని,వరదల సమయంలో ఉద్యోగులు ఎవరు అనుమతి లేకుండా ముందస్తు సెలవులు తీసుకోవద్దని తెలిపారు. గతంలో మాదిరిగానే సమన్వయంతో సమష్టిగా పనిచేసి వరదలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం ఉండాలని అన్నారు. ముంపు గ్రామాల నుంచి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే దగ్గర నుంచి వారికి కల్పించాల్సిన మౌలిక వసతుల వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. వరదల సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరగకుండా చూడటమే అందరి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. వరద తాకిడికి గురి అయిన గ్రామాల నుండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పునరావాస కేంద్రాల లో మంచినీరు సరిపడా ఆహారము మందులు అందుబాటులో ఉండాలని అన్నారు. వరదలు ఎక్కువైనప్పుడు రోడ్లమీద గ్రామాలకి వెళ్లే మార్గాలలో కెనాల్సు పొంగిపొర్లుతాయని, ప్రజలు వెళ్లకుండా పంచాయతీ సెక్రటరీలు పోలీస్ శాఖ వారు కాపలా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, మత్స్య శాఖ వారు బోట్లు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో కరెంటు సరఫరా 24 గంటలు ఉండాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ సిబ్బంది 24 గంటలు గిరిజనులకు సేవ చేయాలని అన్నారు. గోదావరి వరదలు వస్తున్నప్పుడు రైతులు కరెంటు మోటార్ల ద్వారా పొలాలకు నీళ్లు సరఫరా చేయడానికి అమరుస్తారని వారికి కరెంటు మోటార్లు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలలో ముందస్తుగానే సంబంధిత అధికారులు పంచాయతీ సెక్రెటరీ ద్వారా గ్రామములో మైకుల ద్వారా ప్రచారం చేయించి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని అలాగే గోదావరి పరివాహక ప్రాంతాలైన లంక గ్రామాలలో ఉన్న ప్రజలను ముందస్తుగా జాగ్రత్తలు పాటించి వారికి ప్రాణ నష్టం మరియు పాడి పంటలు పశు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని, వరద ముంపునకు గురి అయ్యి రవాణా సౌకర్యం అందుబాటు లేని గ్రామాలలో డ్రోన్ సౌకర్యం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు మంచినీరు మరియు ఆహార పొట్లాలు సరఫరా చేసే విధంగా సంబంధిత డ్రోన్ ఆపరేటర్లకు ఇప్పటినుండే శిక్షణ అందించాలని, ఇరిగేషన్ శాఖ, మత్స్యశాఖ అధికారులు వాగులు మరియు చెక్ డ్యాములు పొంగిపొర్లేటప్పుడు వరదలను అదుపు చేయడానికి తగినన్ని ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని అలాగే జెసిబి లు డీజిల్ జనరేటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని, గోదావరి వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి ముందస్తు చర్యలుగా రక్షక బృందాలను ముంపుకు గురి అయ్యే ప్రాంతాల సమీపంలో ఏర్పాట్లు చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసు ఎన్ డి ఆర్ ఎఫ్ డిడిఆర్ఎఫ్ సింగరేణి రెస్క్ టీం అగ్నిమాపక శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసే బోట్లు లైఫ్ జాకెట్లు రోడ్స్ చెట్లను తొలగించడానికి కావలసిన కట్టర్లను ఇతర రక్షణ సామాగ్రిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు అనేవి అనుకోని రావని అనుకోకుండా జరిగే ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే గుర్తించి ప్రజల ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ వచ్చే సమావేశానికి గోదావరి వరదలలో విధులు నిర్వహించే అధికారులు పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి అరుణ్ కుమార్, ఎస్ డి సి ఆనంద్ కుమార్ మరియు డి ఎల్ పి ఓ సుధీర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీధర్, ఏవో భగవాన్ రెడ్డి, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాల ఆరోపణలు అవాస్తవం

: రైతుల ఘాటు కౌంటర్



దమ్మపేట, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఏకులపోతమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో రైతు ధారా ప్రసాద్ శ్రీకర విత్తనాలపై చేసిన ఆరోపణలను రైతులు, మండల రైతులు తీవ్రంగా ఖండించారు. శ్రీకర్ మేజ్ సీడ్ ఆర్గనైజర్ బొబత్తుల శివ నాగరాజుకు మద్దతుగా నిలిచిన రైతులు, తమకు అందించిన శ్రీకర్-161 విత్తనాలలో ఎలాంటి లోపాలు లేవని స్పష్టంగా చెప్పారు. 350 ఎకరాల్లో 29 మంది రైతులు ఈ విత్తనాలు సాగు చేయగా, ఒక్క గట్టుగూడెం గ్రామానికి చెందిన ధారా ప్రసాద్ కు మినహా మిగిలిన వారందరికీ మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు. సీడ్ పెట్టిన తరువాత దాని ఆలనా పాలన చూడవాల్సిన బాధ్యత రైతు కు ఉంటుందని అన్నారు. పంటను గాలికి వదిలేస్తే దిగుబడి ఎలా వస్తుందని రైతులు ప్రశ్నించారు. ఎకరానికి రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు పెట్టుబడి అవసరమయ్యే ఫర్టిలైజర్స్ వ్యవసాయంలో బ్యాంకులు కూడా హామీలు అడుగుతున్న సమయంలో, ఎలాంటి పూచీకత్తు లేకుండా చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులకు



పెట్టుబడులు అందిస్తున్న ఆర్గనైజర్లను లక్ష్యంగా చేసుకుని తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని రైతులు మండిపడ్డారు.ధారా ప్రసాద్ వంటి వ్యక్తుల చర్యల వల్ల భవిష్యత్తులో రైతులకు పెట్టుబడి పెట్టేందుకు ఎవరూ ముందుకు రాకపోతే తమ పరిస్థితి ఏమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మోసపూరితమైన ఆరోపణలతో రైతులను, ఆర్గనైజర్లను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

# సముద్రాల కుటుంబానికి మంత్రి తుమ్మల పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు సముద్రాల శ్రీనివాసరావు తండ్రి సముద్రాల సూర్య నారాయణ ఇటివల కాలంలో అనారోగ్యంతో పరమపదించారు. ఈ విషయం తెలుసుకొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్రీ టౌన్ ప్రాంతంలోని ప్రకాశ్ నగర్ నందు వారి ఇంటికి వెళ్ళి సముద్రాల శ్రీనివాసరావు, సముద్రాల సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి తండ్రి చిత్రపటానికి ఫోటోకు నివాళులు అర్పించారు. చనిపోయిన టైంలో అందుబాటులో లేని కారణంగా రాలేకపోయారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, త్రీ టౌన్ బి బ్లాక్ అధ్యక్షులు బాల గంగాధర్ తిలక్, తోట వీరభద్రం, కలిమెల భద్రయ్య, కొప్పెర



ఉపేందర్, గజ్జెల వెంకన్న, పత్తికొండ శ్రీనివాస్, కలిమెల శ్రీనివాసరావు, జెట్టి లింగరాజు, బాణాల లక్ష్మణ్, కోదుమూరి మధు, ఉపేందర్ (లక్కీ), కోనేటి నారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీటెక్ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం

Sri Chaitanya
INSTITUTE OF TECHNOLOGY & RESEARCH
UGC AUTONOMOUS INSTITUTION
KHAMMAM
ACCREDITED BY NAAC

III-II B.TECH SEM RESULT TOPPERS

| NAME OF THE STUDENT | H.T NUMBER | BRANCH | SGPA | PHOTO |
|---|---|---|---|---|
| KANCHURLA THRIPURA SREE | 23QP1A6644 | CSE(AIML) | 9.40 | |
| 23QP1A0545 MAROJU THRISHA | 23QP1A0545 | CSE | 9.10 | |
| CHALLAGUNDLA BHAVANA KRUTHI | 23QP1A6703 | CSD | 9.08 | |
| MOTHUKURI NAGA PRAVEEN | 23QP1A0415 | ECE | 9.10 | |
| KANCHURLA LAXMI | 24QP5A0206 | EEE | 8.95 | |
| G. VARUN | 23QP1A0302 | MECH | 8.55 | |

ఖమ్మం, నేటి శుభోదయ :: జె న్ టి యూ హైదరాబాద్ విడుదల చేసిన మూడవ సంవత్సర రెండవ సెమిస్టరు పరీక్ష ఫలితాలలో పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఇంజనీరింగ్ లో తో కంచర్ల ఉష శ్రీ 9.40 ఎస్ జిపిఏ, షేక్ అఫ్రిన్ 9.22 ఎస్ జిపిఏ తో,కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థిని లో మరోజు త్రిష 9.10 ఎస్ జిపిఏ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విద్యార్థిని మోతుకూరి నాగ ప్రవీణ్ 9.10 ఎస్ జిపిఏ , తేజ సాయి 9.0 ఎస్ జిపిఏ , ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో కంచర్ల లక్ష్మి, లకావత్ బాబు 8.95 ఎస్ జిపిఏ ,మెకానికల్ ఇంజనీరింగ్ లో గుగులోత్ వరుణ్ 8.55 ఎస్ జిపిఏ తో యూనివర్సిటీ స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించారని, 9.0 ఎస్ జిపిఏ కి పైన 86 మంది విద్యార్థులు ఫలితాలు సాధించారు అని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ అధ్యాపకులు రూపొందించిన ప్రాక్టికల్ ఆధారిత మైక్రో షెడ్యూల్‌తో పాటు ప్రతి సబ్జెక్టులో బోధనతో సమానంగా ప్రాక్టికల్ శిక్షణను అందించడం వల్ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలిగారని తెలిపారు. ఈ ఫలితాలు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమమైనవిగా నిలవడం కళాశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, విద్యార్థులను అభినందించారు.కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తూ వారి ప్రతిభను వెలికితీయడమే కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాణ్యమైన బోధన, అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల కృషి తల్లిదండ్రుల సహకారమే ఈ అద్భుత ఫలితాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల విజయం కృషి, పట్టుదల, నిరంతర సాధన ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. కళాశాలలో చేరిన మొదటి రోజు నుంచే విద్యార్థుల్లో విద్యాపట్ల నిబద్ధత, క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు నిరంతరం అధ్యయనం చేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని, భవిష్యత్తులో కూడా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ వి. సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థుల విజయాల్లో అధ్యాపకుల పాత్ర కూడా ఎంతో కీలకమని అన్నారు. సిలబస్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులకు ఎప్పటికప్పుడు నిపుణులచే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆధునిక బోధనా విధానాలను అమలు చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చార్యులు , డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

# సామాన్యుడి ఆత్మీయ నేస్తం 'సైకిల్ '



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: సామాన్యుడి ఆత్మీయ నేస్తం సైకిల్ అని, ఇది సరళమైన, పర్యావరణహితమైన రవాణా సాధనమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. ఐక్యరాజ్యసమితి 2018 లో జూన్ 3 వ తేదీని అధికారికంగా ప్రపంచ సైకిల్ దినోత్సవం గా ప్రకటించిందని; ఆరోగ్యం, పర్యావరణహితం,ఖర్చులేని ప్రయాణం, ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం, ఇంధన అనావశ్యకత మొదలగు అంశాల్లో సైకిల్ ను మించిన ప్రత్యామ్నాయం లేదని ఆయన అన్నారు. భారతదేశం లో దాదాపు 8 దశాబ్దాలకు పైగా ప్రజలు దీన్ని ఉపయోగిస్తున్నారని, దీనికి మెయింటెనెన్సు సమస్యలు చాలా తక్కువని, రోజుకో గంట సైక్లింగ్ చేస్తే గుండెకు ఎంతో మేలని తెలుపుతూ ఆధునికయుగంలో ఎన్ని ప్రయాణసాధనాలున్నా సైకిల్ కు గల ప్రత్యేకతవల్ల ప్రపంచంలో ఆరోగ్య ప్రదాయిని రవాణాసాధనంగా ఇది భాసిల్లుచున్నదని సూర్యనారాయణ తెలియజేసారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్...

- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్
- కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తీఆశ్రమ్‌లోనే
- బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ



మంథని, జూన్-03,నేటి శుభోదయ:అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట



లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణానికి చెందిన మందులపల్లి సరోజన ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో సరోజన మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. బుధవారం సరోజన కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# భద్రాచలంలో రెండు ద్విచక్ర వాహనాలలలో 09.500 కేజీల గంజాయి పట్టివేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 03, (నేటి శుభోదయ),ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్దన్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ఈఎస్ కే.తిరుపతి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ. సి హెచ్.హరి రావు మరియు సిబ్బంది కలిసి కూనవరం నుంచి భద్రాచలం వెళ్లే రోడ్డు నందు గల ఇసుక రీచ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వచ్చుచున్న రెండు వాహనాలను ఆపి తనిఖీ చేయగా మొదటి వాహనం యమహా ఎం టి 15 ( టిజి 03 సీ 2091)ని ఆపి తనిఖీ చేయగా దానిలో 04.300 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ఎ 1) భానోత్ వీరేందర్ తండ్రి వీరన్న, నివాసం: మామిళ్ళగూడెం, ఖమ్మం జిల్లా, ఎ 2) గుత్తికొండ యశ్వంత్, తండ్రి రాము నివాసం: రమణ గుట్ట, ఖమ్మం జిల్లా లు సీలేరు నుండి ఖమ్మం జిల్లాకు తరలిస్తూ పట్టుబడినారు. తదుపరి రెండవ వాహనం హోండా షైన్ ( టీఎస్ 04 ఈ ఆర్ 2054 )ని ఆపి తనిఖీ చేయగా దానిలో 05.200 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ఎ 3) షేక్ ఖాసీం తండ్రి మౌలాలి, నివాసం: లెనిన్ నగర్, ఖమ్మం జిల్లా, ఎ 4) షేక్ అమీర్ తండ్రి. మౌలాలి నివాసం: పాండురంగాపురం, ఖమ్మం జిల్లా లు సీలేరు నుండి ఖమ్మం జిల్లాకు తరలిస్తూ పట్టుబడినారు. ఈ మొత్తం రెండు వాహనాలలో లభ్యమైన 09.500 కేజీల ఎండు గంజాయిని, రెండు వాహనాలను మరియు రెండు సెల్ ఫోన్ (వీటి మొత్తం విలువ రూ.6,20,000) లను తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించడమైనది. ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, జమాల్ షరీఫ్, కానిస్టేబుల్స్ శివకుమార్, నాగరాజు, ప్రసన్న కుమార్, ఉపేందర్ లు పాల్గొన్నారు. గమనిక: ఏదైనా గంజాయి మరియు మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్ఐ తెలియజేశారు.

# తల్లిదండ్రుల కలలకు సాకారం చేకూర్చాలే...

- పట్టుదలతో కష్టపడితేనే లక్ష్యం సాధించగలం- ఉన్నతంగా ఎదిగి మంచి పేరు తీసుకురావాలి- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని, జూన్-03,నేటి శుభోదయ:తమ పిల్లల భవిష్యత్ కోసం ఎంతో కష్టపడి చదవించే తల్లిదండ్రుల కలలకు సాకారం చేకూర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల విడులైన ఇంటర్, ఐఐటీ ఎంట్రన్స్ పరీక్షలో జాతీయ స్థాయి ర్యాంకు, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారుపతకం సాధించిన విద్యార్థిలకు బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ దంపతులు శాలువాలతో సన్మానించి స్వీట్లు అందజేసి అభినందించారు. ఐఐటీ ఎంట్రన్స్ పరీక్షలో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిన రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్ కుమారుడు శంకేషి అఖిల్ 3868 ర్యాంకు రాగా ఓబీసీ కోటాలో809 ర్యాంకు సాధించారు. అలాగే మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న పెండ్యాల శ్రీనిధి ఇంటర్‌లో 1000 కు 974 మార్కులు, ఎంసెట్ 15 వేల ర్యాంక్, గుజరాత్ రాష్ట్రంలో గాంధీ నగరంలో రాష్ట్రీయ రక్ష యూనివర్సిటీలో రాష్ట్ర ప్రతి. ద్రౌపతి ముర్మూ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ లీగల్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ బిఏ ఆనర్స్ లో బంగారి పతకం అందుకున్న రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన గద్దల శంకర్- స్వరూప దంపతులు కుమార్తె శ్రీ లక్ష్మి ప్రసన్న, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో మహాముత్తారం మండలం దొబ్బలపహాడ్ గ్రామానికి చెందిన హట్కర్ రేశ్వంత్ నాయక్ 537వ ర్యాంక్, మహముత్తారంకు చెందిన బానోత్ శశాంక్ 630ర్యాంక్ సాధించి ప్రతిభ చాటగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యం సాధించుకోగలమని చెప్పారు. తల్లిదండ్రులు అనేక కష్టాలు ఎదుర్కొంటూ మనల్ని చదివిస్తారని అలాంటి తల్లిదండ్రుల ఆశలను నిరాశ చేయవద్దన్నారు. మంచిగా చదువుకుని ఉన్నతంగా ఎదిగి మన ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వ్యవసాయ భూములు, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పంట అవశేషాల దహనం మానుకోవాలి.పంట అవశేషాల దహనం వల్ల నేల సారం తగ్గుతుంది.చెట్ల పరిరక్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యం.వేసవిలో ప్రజలు తగిన జాగ్రతలు పాటించాలి. ఉపసర్పంచ్ బానోతు కొండ

మాటా--పాటల ద్వారా అవగాహన కల్పించిన సాంస్కృతిక సారధి కళాకారులు




రాథోడ్, బోనకల్, జూన్ 3: వ్యవసాయ భూముల సారాన్ని కాపాడుకోవడం, పర్యావరణాన్ని సంరక్షించడం ప్రతి రైతు, ప్రతి పౌరుడి బాధ్యత అని బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు బోనకల్ గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఉపసర్పంచ్ బానోతు కొండ, పంట కాలం ముగిసిన తర్వాత రైతులు మొక్కజొన్న, వరి తదితర పంటల అవశేషాలను కాల్చివేయడం వల్ల భూమిలో సహజసిద్ధంగా ఉండే సేంద్రియ పోషకాలు నశించి నేల సారం తగ్గిపోతుందని తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. పంట అవశేషాలను దహనం చేయకుండా సేంద్రియ ఎరువులుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.అలాగే పొలాల్లో మంటలు వ్యాపించడం వల్ల చెట్లు, పొదలు కాలిపోవడంతో పాటు పక్షులు, చిన్న జీవరాశులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ సమతుల్యతకు మూలాధారమైన చెట్లను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. చెట్లు ఆక్సిజన్‌ను అందించడంతో పాటు వాతావరణ మార్పులను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.వేసవి కాలంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, ఉపాధి హామీ పనులు, ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు తెల్లటి, పలుచని వస్త్రాలు ధరించాలని, సాధ్యమైనంత వరకు ఉదయం వేళల్లోనే ప్రయాణాలు నిర్వహించుకోవాలని కోరారు. తరచూ మంచినీరు తాగడం, ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు పాటించడం అవసరమన్నారు.గ్రామ పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ కాపాడాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత వల్ల అనేక అంటువ్యాధులను నివారించవచ్చని తెలిపారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మాటా--పాటల ద్వారా రైతులకు, గ్రామ ప్రజలకు వ్యవసాయ భూముల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, వేసవి జాగ్రత్తలు, పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కళారూపాల ద్వారా అందించిన సందేశాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, వ్యవసాయ శాఖ అధికారి రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, గ్రామపంచాయతీ సిబ్బంది ఎస్.కె దస్తగిరి మరియు సంబంధిత అధికారులు. రైతులు, ఉపాధి హామీ కూలీలు, స్థానిక గ్రామస్తులు మరియు.. కళాకారులు చాపలమడుగు కోటేశ్వరరావు, బీరెల్లి రమణ, మాచర్ల కృష్ణ, బంక భద్రయ్య, బానోత్ రవి, ముత్తయ్య, వెంకటరత్నం పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జేఎన్‌టీయూహెచ్ ఫలితాల్లో ప్రియదర్శిని విజయకేతనం

ఖమ్మం, నేటి శుభోదయ ::: అత్యున్నత జీపీఏలతో విద్యార్థినుల ప్రతిభావైభవం ఇటీవల జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ విడుదల చేసిన మూడోవ సంవత్సరం రెండోవ సెమిస్టర్ ఫలితాల్లో ఖమ్మంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష విజయాలను నమోదు చేశారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థినులు అధిక ఉత్తీర్ణత శాతం సాధించడంతో పాటు విశిష్ట గ్రేడ్‌లతో అగ్రస్థానాల్లో నిలిచారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ విద్యార్థినులు తమ కృషి, పట్టుదల, లక్ష్యసాధన పట్ల నిబద్ధతతో పాటు అధ్యాపకుల సమర్థవంతమైన మార్గదర్శకత్వం వల్ల ఈ విజయాలను సాధించారని తెలిపారు. పలువురు విద్యార్థినులు అత్యున్నత గ్రేడ్‌లు సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ ఫలితాలు విద్యార్థినుల ప్రతిభకు, అధ్యాపక బృందం అంకితభావానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విద్యార్థినులు విద్యా, సాంకేతిక, వృత్తిపరమైన రంగాల్లో మరిన్ని విజయాలు సాధించి కళాశాల ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ విద్యార్థినులు సాధించిన ఫలితాలు సంస్థలో నెలకొల్పిన నాణ్యమైన విద్యా విధానం, అకాడమిక్ క్రమశిక్షణ, ఫలితాల ఆధారిత బోధనకు ప్రతీకగా నిలిచాయని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పరీక్షల్లోనే కాకుండా భావనాత్మక అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలలోనూ రాణించేలా కళాశాల ప్రత్యేక అకాడమిక్ విధానాలను అమలు చేస్తోందన్నారు. అధ్యాపకుల అంకితభావం, సమర్థవంతమైన మెంటరింగ్ వ్యవస్థ, ఫలితాల









ఆధారిత విద్యా విధానం, విద్యార్థుల నిరంతర కృషి ఈ విజయానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు.అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్య అనేది కేవలం పరీక్షల ఫలితాలకే పరిమితం కాకుండా జ్ఞానాన్ని విస్తరించుకోవడం, విశ్లేషణాత్మక దృక్పథాన్ని పెంపొందించుకోవడం, సమాజ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అని అన్నారు. విద్యా శ్రేష్ఠత అనేది ఒక గమ్యం కాకుండా నిరంతర అభ్యాసం, నవ్య ఆలోచనలు, ఉత్తమత సాధన వైపు సాగే ప్రయాణమని పేర్కొన్నారు.

ప్రతి విద్యార్థి తన సామర్థ్యాన్ని గుర్తించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఫలితాలలో ఈసీఈ విభాగానికి చెందిన ఎం. భార్గవి 9.55 జీపీఏతో ప్రథమ స్థానంలో నిలవగా, వి. రూప 8.95, కె. శ్రీలక్ష్మి 8.80 జీపీఏలు సాధించారు.సీఎస్‌సీ విభాగం లో కే. మైత్రి 9.0, జి. వర్షిత, ఎం. వర్షిత, ఏ. కావ్యలు 8.65, జి. అనన్య 8.50 జీపీఏలను సాధించారు.

సీఎస్ఎం విభాగం లో టి. సింధుజ 9.10, టి. వినీల 8.95, వై. చైతన్య దీప్తి 8.88 జీపీఏలను నమోదు చేశారు.ఏఐడీ విభాగం లో ఎం.డి. నదీరా రైస్మిన్ 9.40, డి. ఝాన్సీ 8.95, ఎం.డి. సానియా మెహరాజ్, వి. ఇంద్రనీలవేణి 8.65 జీపీఏలను సాధించి ప్రతిభ కనబరిచారు.

ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులను అభినందించి వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

## సిరికొండ గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 03: సిరికొండ మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో గౌడ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, వీడీసీ సభ్యులుగా అంగూరి రాజ గణేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులుగా చేపూరి రాజేందర్ గౌడ్, కోశాధికారిగా బోల్గం శివకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులుగా రామస్వామి గౌడ్, కార్యదర్శిగా, పెంటయ్య గౌడ్, సలహాదారులుగా లక్ష్మీనారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, పెద్ద రాజు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వి డి సి సభ్యులు రాజా గణేష్ గౌడ్, అధ్యక్షులు రాజేంద్ర్ గౌడ్ లు మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని, సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు, చేపూర్ రాజా గౌడ్, రాములు గౌడ్, గౌడ, హనుమ గౌడ్, హరీష్ గౌడ్, రాకేష్ గౌడ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

**-ఆరోగ్య క్యాంపులు నిర్వహించండి. -ఎంపీడీవో ఆదేశాలు.**



ఏన్కూర్, నేటి శుభోదయ::సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పిస్తూ క్యాంపులు నిర్వహించాలని ఏన్కూర్ ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ కోరారు. వర్షాకాలం ముందస్తు చర్యలపై ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రోడ్ల వెంబడి మురుగు నీరు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వరద ముప్పు నివారణకు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలపై అవగాహన సదస్సు ల ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో విరివిగా మొక్కలు



నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జీవీఎస్ నారాయణ, ఏవో నరసింహారావు, పంచాయతీ ఏఈ సూర్యనారాయణ, వివిధ శాఖ అధికారులు, వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు, సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.


## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలంలోని ఎం వెంకటాయపాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పాసంగుల చంద్రరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సిద్ధినేని కర్ణ కుమార్, రాష్ట్ర గిరిజన సమైక్య నాయకుడు అజ్మీరా రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పగిళ్ల వీరభద్రం, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు ఏలూరి భాస్కర్, మెట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో
## చెయ్యి కోల్పోయిన చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**పి ఓ డబ్ల్యు ,పి వై ఎల్ డిమాండ్.**



వైరా నేటి శుభోదయ:వైరా మండలం పుణ్య పురం గ్రామానికి పి ఓ డబ్ల్యు పి వై ఎల్ .. ఖమ్మం జిల్లా కమిటీ బృందం ప్రభుత్వ ఆసుపత్రిలో చెయ్యి కోల్పోయిన చిన్నారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శ సిహెచ్ శిరోమణి ,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి జె. భరత్ మాట్లాడుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది విధి నిర్వహణలో చేసిన నిర్లక్ష్యం ఓ పసివాడి జీవితం పాలిట శాపమైంది వారు విమర్శించారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఓ పసికందు చేతికి ఇన్ఫెక్షన్ జరిగి చివరికి ఆ చెయ్యిని మోచేయి వరకు పూర్తిగా తొలగించడం అత్యుత్త బాధాకరమైన విషయమని ఈ విషయంలో అధికారులు తూతూ మంత్రంగా కమిటీలు వేసి కాలయాపన చేయడమే తప్ప దీనికి కారణమైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలకు ప్రభుత్వ ఆస్పుటల్ అంటే నమ్మకం కలిగించాలి తప్ప ఇలాంటి ఘటనలు జరిగితే గతంలో నేను రాను కొడుకు సర్కారు దావకాన కన్నా నానుడి ఈ సందర్భంగా అర్థమవుతుందని వారు అన్నారు, జిల్లా కలెక్టర్ వెంటనే నష్టపరిహారం ఆ కుటుంబానికి చెల్లించాలని దీనికి కారణమైన వైద్యులపై వెంటనే చర్యలు తీసుకొని ప్రజలకు భరోసా కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఇదే కాదు ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు ఘటన జరుగుతున్న సూపర్డెంట్ గాని అధికారులు కానీ పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రజలు రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. ఈ సంఘటనను.జూ౦ష....జూఎశ్రీ తీవ్రంగా ఖండిస్తున్నామని. తలపాటి రేణుక సత్య కాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని. ఆ చిన్నారికి వైద్య సౌకర్యాలు అందించాలని. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల గుండ్ల శిరోమణి. ప్రగతిశీల యువజన సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి జక్కుల భరత్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జూ౦ష. జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ. జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేనిశోభ. పి వై ఎల్ జిల్లా నాయకులు జి అశోక్, టి యు సి ఐ జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా,తదితరులు.... పాల్గొన్నారు.....

## వైరా గాంధీ చౌక్ లో షాపింగ్ కాంప్లెక్స్ గాంధీ విగ్రహం పరిశీలన



వైరా నేటి శుభోదయ:వైరా మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలో గాంధీచౌక వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ తో పాటు వెనుక భాగంలో ఉన్న గాంధీ విగ్రహాన్ని మున్సిపల్ కమిషనర్ మేడూరు రామచంద్ర రావు పరిశీలించారు ఈ సందర్భంగా అభివృద్ధి పనులు నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు కార్యక్రమంలో డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపమురళీకృష్ణ 12వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత మున్సిపల్ మాజీ స్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొన్నారు

## యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నేలకొండపల్లి : ప్రభుత్వం అందించిన యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోసి మంచి వ్యవసాయ సహాయ సంచాలకులు కే సతీష్ సూచించారు నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల రైతుల కు పంపిణీ చేసిన వ్యవసాయ యంత్ర పరికరాల ను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించినట్లు తెలిపారు రైతులు వాటిని వినియోగించుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలని సూచించారు. రైతులకు అవసరమైన జీలుగులు జనము పచ్చి రొట్ట విత్తనాలను సబ్సిడీపై సొసైటీల ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి అలవర్చుకోవాలని సూచించారు. రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు రసీదు లేకుండా ఏది కొనుగోలు చేయవద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎం రాధ, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వం అందించిన యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోసి మంచి వ్యవసాయ సహాయ సంచాలకులు కే సతీష్ సూచించారు నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల రైతుల కు పంపిణీ చేసిన వ్యవసాయ యంత్ర పరికరాల ను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించినట్లు తెలిపారు రైతులు వాటిని వినియోగించుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలని సూచించారు. రైతులకు అవసరమైన జీలుగులు జనము పచ్చి రొట్ట విత్తనాలను సబ్సిడీపై సొసైటీల ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి అలవర్చుకోవాలని సూచించారు. రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు రసీదు లేకుండా ఏది కొనుగోలు చేయవద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎం రాధ, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ముఖ్యమంత్రి గా డికే శివకుమార్ ప్రమాణం కర్ణాటక,



నేటి శుభోదయ ::: కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లోత్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఉప ముఖ్యమంత్రిగా పరమేశ్వర ప్రమాణ స్వీకారం చెయ్యగా, మరో 13 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. స్పీకర్ గా హెచ్కే పాటిల్ ఉండబోతున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సిద్ధరామయ్య ఉండబోతున్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలైన మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డీసీఎం భట్టి విక్రమార్క, కేరళ సీఎం తదితరులు హాజరయ్యారు. గవర్నర్ కార్యాలయం లోక్ భవన్‌లో చాలా సింపుల్‌గా ఈ కార్యక్రమం ఉండేలా డీకే ప్లాన్ చేసుకున్నారు.శివకుమార్‌కి యడ్యూరప్ప, దేవెగౌడ తదితరులు శుభాకాంక్షలు చెప్పారు.

## ప్రజా పాలన-పల్లె ప్రగతికి సన్నద్ధం

**-యాచారం మండల రెవెన్యూ అధికారి అయ్యప్ప.**

**-మండల అధికారి ఎంపీడీవో రాధా రాణి.-యాచారం మండల స్పెషల్ ఆఫీసర్.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జూన్ 3:యాచారం మండల కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం యాచారం మండలశీ స్పెషల్ ఆఫీసర్ ప్రజా పాలన -పల్లె ప్రగతి లో భాగంగా 4,6,8,10 తేదీ లలో స్పెషల్ ఆఫీసర్ ల ఆధ్వర్యంలో క్లస్టర్ వారిగా గ్రామ పంచాయతీ లో గ్రామ సభ లు నిర్వహించాలని ఆదేశించ నైనది. ఇట్టి గ్రామ సభ లో వర్ష కాలం సన్నద్ధం చర్యలు,ఘనవ్యర్థాల,నిర్వహణనియమాలు 2026త్రాగు నీరు,ప్లాంటేషన్, గ్రౌండ్ వాటర్, జనరేషన్ పంట మార్పిడి పై చర్చ.ఇతర అంశాలు మొదలగు వాటి మీద గ్రామసభలు నిర్వహించవలెను అని



తెలపడం అయినది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఎమ్మార్వో , ఎంపీఓ, ఎంఏఓ, ఏపీవో, ఏపీఎం, ఏఈఓ.ఎస్, పిఎస్ లు పాల్గొన్నారు.

## వివాహిత కుమార్తెలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: కారుణ్య నియామకాల విషయంలో సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. తల్లిదండ్రులపై ఆధారపడి జీవిస్తున్న వివాహిత కుమార్తెలు కూడా కారుణ్య నియామకాలకు అర్హులేనని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు. తల్లిదండ్రులు మరణించిన సందర్భంలో కేవలం వివాహిత అన్న కారణంతో కుమార్తెలను కారుణ్య నియామకాల నుంచి దూరం చేయడం సమంజసం కాదు. వైవాహిక స్థితిని ఆధారంగా చేసుకుని హక్కులను నిరాకరించలేమని అభిప్రాయపడ్డ ధర్మాసనం.ఈ తీర్పుతో తల్లిదండ్రులపై ఆధారపడిన వివాహిత మహిళలకు ఉపశమనం లభిస్తుంది.

## వెల్జాల్ శ్రీ వేదాద్రి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

**-వెల్జాల్ శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి,**

**అధికారులతో సమీక్షా సమావేశం -కల్వకుర్తి శాసనసభ్యులకు**

**నారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త గూడా శ్రీనివాసమూర్తి**




నేటిశుభోదయ: తలకొండపల్లి: వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో 3కోట్లు, రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం పర్యాటకశాఖ, ప్రజా ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్ లోని తన నివాసంలో పర్యాటక శాఖ అధికారులతో ఆలయ అభివృద్ధికి చేయవలసిన పనుల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోనే ప్రాముఖ్యత పొందిన దేవాలయం వేదాద్రి,వెల్జాల్ గ్రామ నైరుతిలో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి భక్తులు కోరిన వెంటనే కోరికలు తీరుస్తున్నాడు.ఈ దేవాలయం మరింత అభివృద్ధి చెందితే వివిధ రాష్ట్రాల నుండి ప్రజలు స్వామివారి దర్శించుకుంటారని దేవాదాయ శాఖ,ఆలయ అభివృద్ధి కోసం మూడు కోట్ల రూపాయలు



మంజూరు చేయడం జరిగింది.ఆలయ అభివృద్ధికి పర్యాటక శాఖ అధికారులు,స్వేచ్ఛగా అభివృద్ధి పనులు కొనసాగించాలని, తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ డి ఈ హనుమంతు రెడ్డి, ఏఈ నితీష్ కుమార్, ఆర్కి టెక్చర్ హర్ష నాయుడు ,గణేష్ రాజు,ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి,ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్,పి అశోక్ బాబు, ఎం.ఏ.అజీజ్, రావిచెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు....

## యూరియా యాప్ ను రద్దు చేయండి

**- కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించండి- రైతు భరోసా పూర్తి స్థాయిలో జమ చేయండి - రైతు సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: యాప్ ద్వారా యూరియా పంచే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. రైతులు యాప్ ద్వారా యూరియా పొందెందుకు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. మిడికంటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాగం హేమంతరావు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ అధికారుల అంచనాల మేరకు రసాయనిక ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు గతేడాది తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఈ ఏడాది ఆ పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువుల కోటాను తగ్గించిన క్రమంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని ఆయన సూచించారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించకపోతే రైతులకు ఆర్థికంగా భారమవుతుందని ఇప్పటికే రైతులు పెట్టుబడులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారని హేమంతరావు తెలిపారు. ఈ ప్రభుత్వం రైతు భరోసా విషయంలో దాటవేత ధోరణిని అవలంభిస్తుందని యాసంగి సీజన్ కు సంబంధించి రెండు ఎకరాలకు పైగా ఉన్న రైతులకు తక్షణం రైతు భరోసా డబ్బులు జమ చేయాలని వానా కాలానికి సంబంధించి రైతు భరోసా సైతం జమ చేయాలన్నారు. ఈ ఏడాది వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యంగా మొక్కజొన్నలు, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మురకశిర కార్తె సమీపిస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న మొక్కజొన్నలు, ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి తరలించాలని నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలోనూ ఈ ప్రభుత్వం చెప్పిన మాటను నిలబెట్టుకోలేక పోయిందన్నారు. వరుస విపత్తులు సంభవిస్తున్న నేపథ్యంలో పంటల బీమా పథకాన్ని ఈ సీజన్ నుంచే అమలు చేయాలని, నకిలీ విత్తనాలు, పురుగు మందులను అరికట్టాలన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల ఎనిమిదిన జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు హేమంతరావు తెలిపారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉద్యమిస్తుందన్నారు. రైతు సంఘ సభ్యత్వ చేర్పింపు కార్యక్రమాన్ని ప్రారంభించి తొలి సభ్యత్వాన్ని హేమంతరావుకు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా నాయకులు పావులూరి మల్లికార్జున్, బాగం ప్రసాద్, పుచ్చకాయల సుధాకర్, మామిడి సుదర్శన్రెడ్డి, భాస్కర్, రాంకోటి, దొబ్బల కృష్ణ, రామకృష్ణ, వెంకటనర్సయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తోటపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరుస్తాం
## మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్పల్లి, జూన్ 03(నేటిశుభోదయ):ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముల్లపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మ చెరువు మహంకాళి నగర్ పెట్రోల్ బంక్ సమీపంలో మ్యాన్‌హోల్స్ నుంచి వరదనీరు పొంగి రోడ్డుపై ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం రాత్రి, బుధవారం జలమండలి ఉన్నతాధికారులతో కలిసి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, నీటి పారుదల మరియు రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా డ్రైనేజీ పైప్‌లైన్ దెబ్బతినడంతో ఈ సమస్య తలెత్తిందన్నారు. గత వారం రోజులుగా ప్రజల ఇబ్బందులను గుర్తించి పలుమార్లు ప్రాంతాన్ని సందర్శించి, అధికారులతో సమన్వయం చేస్తూ తక్షణ నివారణ చర్యలు చేపట్టామని తెలిపారు.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులను వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. ఎల్లమ్మ చెరువు వద్ద నీటి పారుదల పైప్‌లైన్ నిర్మాణ పనుల కోసం గతంలో తవ్విన గుంతలో నిల్వైన నీటిని మోటార్ల సహాయంతో తొలగించి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించినట్లు వివరించారు.వాటర్ పైప్‌లైన్ నిర్మాణం, రోడ్డు విస్తరణ వంటి అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉషముల్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు, ఎల్లమ్మబండ మీదుగా 100 అడుగుల ప్రధాన రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నందున కొంతకాలం అసౌకర్యం తప్పదన్నారు. అయితే ప్రజలు సహనంతో సహకరిస్తే, పనులు పూర్తయ్యాక ఎల్లమ్మబండ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గి ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ నారాయణ, కూకట్‌పల్లి జోన్ జీఎం హరిశంకర్, డీజీఎం శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.అలాగే నాయకులు పాండు గౌడ్, పోశెట్టి గౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, మరెళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, గుడ్ల శ్రీనివాస్, అంజయ్య యాదవ్, ఖలీమ్, మహేష్, రాజు తదితరులు హాజరయ్యారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# షాద్‌నగర్ లో "గ్యాంగ్" ఎటాక్..!

**వివేరా హోటల్‌పై దాడి - ధ్వంసం**
**ఘటనపై పరస్పరం కేసులు నమోదు చేసిన పోలీసులు**
**పథకం ప్రకారం ముందస్తుగానే సిసి పుటేజీ వైర్లు ధ్వంసం**
**హోటల్లో కంప్యూటర్, ఫ్రిజ్, ఫర్నిచర్ విలువైన వస్తువులు ధ్వంసం**
**రూ. 4 లక్షల నష్టం**
**పరస్పర దాడులు ఒకరికి తీవ్ర గాయాలు - మరి కొంతమంది పై దాడి**
**పోలీసులు వచ్చిన వదలని వైనం - పోలీస్ స్టేషన్ కు వెళ్లినా వెంటపడి బెదిరింపులు**
**రూ. 1 లక్ష అప్పు విషయంలో చెలరేగిన ఘర్షణ**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 03 :షాద్‌నగర్ పరిధిలోని కేశంపేట్ ఎక్స్‌రోడ్ సమీపంలో ఉన్న వివేరా హోటల్‌లో ఇటీవలే గత 31న రాత్రి 9 గంటల సమయంలో జరిగిన దాడి, ధ్వంసం సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.

అప్పు విషయంలో అడగడానికి వచ్చి సంబంధం లేని హోటల్ నిర్వాహకులపై విచ్చలవిడిగా దాడి చేసి మొత్తం హోటల్ నే ధ్వంసం చేసిన సంఘటన సంచలనం రేకెత్తిస్తుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ హైవే రోడ్డులో ఉన్న వివేరా హోటల్ లో గత 31న రాత్రి 9 గంటల సమయంలో రఘు చారి అదేవిధంగా అతని వెంట కుడుముల మహేందర్, మనోజ్, శివ, రవి, బీరి, ఫయాజ్ తోపాటు పదుల సంఖ్యలో మరి కొంతమంది హోటల్ లో ఉన్న నిర్వాహకుడి సోదరుడు నక్కల ప్రశాంత్ గౌడ్ అప్పు విషయంలో లక్ష రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని కోపంతో హోటల్ లో ఉన్న అతనిపై దాడికి తెగబడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం, మధురాపురం గ్రామానికి చెందిన నక్కల శ్రీధర్ గౌడ్ ఈ ఘటనపై ఫిర్యాదు చేశారు. ఆయన నిర్వహిస్తున్న వివేరా హోటల్‌కు రఘు చారి తన అనుచరులతో కలిసి వచ్చి, డబ్బుల విషయంలో వాగ్వాదానికి దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.విఈ సందర్భంగా వారు హోటల్‌లో ఉన్న శ్రీధర్ గౌడ్ తమ్ముడు నక్కల ప్రశాంత్ గౌడ్‌పై కర్రలతో దాడి చేయగా, అడ్డుకునేందుకు వెళ్లిన శ్రీధర్ గౌడ్‌పై కూడా దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. అలాగే హోటల్ సిబ్బందిపై దాడి చేసి భయాందోళనలకు గురిచేసినట్లు పేర్కొన్నారు. దుండగులు హోటల్‌లోని అద్దాలు, ఫర్నిచర్, కంప్యూటర్ వ్యవస్థలను ధ్వంసం చేసి ఆస్తి నష్టం కలిగించినట్లు ఫిర్యాదులో వివరించారు. ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ ఫ్యూచర్ సిటీ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 462/2026 కింద బీఎన్‌ఎస్ సెక్షన్లు 118(1), 324(5), 329(3), 352 చదవబడిన 3(5) ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తును ఎస్ఐ ఎల్. రాజేశ్వర్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

### విధ్వంసం..

రాత్రి 9 గంటల సమయంలో వివేరా హోటల్ కు పెద్ద ఎత్తున ఓ గ్యాంగ్ గా వచ్చిన యువకులు హోటల్ పై అనవసరంగా దాడికి తెగబడ్డారు. ఈ హోటల్ ను నక్కల శ్రీధర్ గౌడ్ నడుపుకుంటున్నాడు. అయితే అతని సోదరుడు ప్రశాంత్ గౌడ్ డబ్బుల వ్యవహారాన్ని ముందుకు తీసుకువచ్చి వారి మధ్య జరిగిన వాగ్వివాదం దాడికి ఉసిగొలిపింది. దీంతో రఘుచారి వెంట వచ్చిన గ్యాంగ్ ఒక్కసారిగా అక్కడ ఉన్న వారిపై దాడికి దిగారు. ఇందులో హోటల్ కంప్యూటర్, అద్దాలు ఫర్నిచర్ రెండు ఫ్రిజ్ లు ధ్వంసం చేశారు. ఇందులో భాగంగా ఆత్మ రక్షణకు ప్రశాంత్ గౌడ్ కర్ర సాయంతో రవి పై ప్రతి దాడికి దిగాడు. రవికి తీవ్ర రక్త గాయం కావడంతో గ్యాంగ్ మరింత రెచ్చిపోయింది. హోటల్ లో పూర్తిస్థాయిలో విధ్వంసం చేశారు. ముందస్తుగా సిసి ఫుటేజ్ కి సంబంధించిన వైర్లను తొలగించారు. బాధితులు 100 డయల్ చేయడంతో అక్కడికి ఇద్దరు పోలీసులు వెంటనే వచ్చారు.



వారు బాధితులకు రక్షణ కల్పించేందుకు బాధితులను మొబైల్ వ్యాన్లో కూర్చోబెట్టారు. అయినప్పటికీ వారిని మొబైల్ వ్యాన్ లో నుండి బలవంతంగా బయటికి లాక్కొచ్చి మరి దాడి చేశారు. ఆ తర్వాత పరిస్థితి ఉద్రిక్తం అవుతుండడంతో మరో ఎస్సై ప్రవీణ్ రంగ ప్రవేశం చేశారు. బాధితులను పోలీస్ స్టేషన్ కు తరలించి రక్షణ కల్పించడానికి ప్రయత్నం చేయగా చాలామంది పోలీస్ స్టేషన్ వరకు వారిని వెంబడించారు. ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లగా పోలీస్ స్టేషన్ లోపలికి వచ్చి కూడా వారిపై బెదిరింపులకు దిగారు. బాధితులు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తిరిగి ఫోన్ చేసి జరిగిన పరిస్థితినీ వివరించగా పోలీసులకు వివరించగా వారు కఠిన చర్యలు తీసుకోవడంతో గ్యాంగ్ అక్కడి నుండి వెళ్లిపోయింది.

### మరో కేసు నమోదు..

హోటల్ విధ్వంసం వ్యవహారంలో జరిగిన పరస్పర దాడుల వ్యవహారంలో ఆత్మ రక్షణ కోసం ప్రయత్నించి అవతలి వారిపై దాడికి దిగిన నక్కల శ్రీధర్ గౌడ్ అతని సోదరుడు ప్రశాంత్ గౌడ్ మరొకరిపై స్థానిక పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా పబ్లిక్ చూస్తుండగానే చాలాసేపు హోటల్ వద్ద సృష్టించిన బీభత్సం భయానక వాతావరణం చూసి ప్రజలు హడలిపోయారు. యువతకు పట్టపగ్గాలు లేనట్టు చేస్తున్న హైడ్రామా చూసి స్థానికులు అవక్కయ్యారు. మరోవైపు పోలీసులు వచ్చి నచ్చజెప్పినా కూడా ఇలాంటి భయము బెరుకు లేకుండా బాధితులను కొట్టిన తీరును స్థానికులు సంఘటన స్థలం వద్ద ప్రస్తావిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి అటు పోలీసులు గాని ఇటు బాధితులు గాని బయటికి చెప్పకపోవడంతో ఈ ఘటనపై పట్టణంలో రకరకాలుగా చర్చిస్తున్నారు. సంఘటన జరిగినప్పుడు చర్యలు తీసుకొని వాటి వివరాలను మీడియాకు కూడా తెలియనివ్వకపోవడంతో అసలు సంఘటన ఏం జరిగిందని అందరూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### రాజకీయ జోక్యం..

వివేరా హోటల్ ధ్వంసం ఘటన కేసుల నమోదు తర్వాత ఇందులో అన్యోన్యంగా రాజకీయాలు జోక్యం చేసుకున్నాయి. సదరు హోటల్ ఓ బిఆర్ఎస్ నాయకుడికి చెందినది కావడంతో అవతలి వ్యక్తులు దానిని ఆసరాగా తీసుకొని దీనికి రాజకీయాన్ని జోడించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇక్కడ ఒక పార్టీ ఉంటే అటు మరో పార్టీ వారిని రంగంలోకి దించి దీనిని పెద్ద ఎత్తున రాజకీయం చేసేందుకు నిందితులు కుట్ర చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి ఓ ప్రజా ప్రతినిధి మరి కొంతమంది నాయకులు ఈ ఘటనలో ఇన్వాల్వ్ అయి కేసులు వద్దు రాజు చేసుకుందామని స్థాయికి వచ్చారు. అసలు డబ్బులు ఎవరు ఇవ్వాలి ఎక్కడ ఇవ్వాలి ఎంత ఇవ్వాలి అనే విషయం కాకుండా ఒక వ్యాపార సంస్థపై అందరూ చూస్తుండగానే నిస్సిగ్గుగా దాడి చేసి మొత్తం దోషం చేసిన ఘటనపై పోలీసులు ఎవరెవరిని అరెస్టు చేశారు కూడా ఇప్పటివరకు తెలియదు. ఇలాంటి ఘటనలు సమాజానికి చెడ్డ పేరు తెస్తాయి. ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న ఈ పట్టణంలో ఇలాంటి అలజడులు సృష్టించడం ఎంతవరకు సమంజసం పోలీసులు నిర్ణయించాలి. ఇకపోతే సంఘటనలు జరిగినప్పుడు ఇలాంటి దాడులు దౌర్జన్యాల వ్యవహారంలో రాజకీయాలు పనికిరావు ముందు లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇలాంటి దాడులకు తెగబడే వారిని పోలీసులు కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే బైండోవర్, ఇలాగే భవిష్యత్తులో చేస్తే మాట వినకపోతే రౌడీషీట్లు తెరవాల్సిన అవసరం కూడా ఉంటుంది. లేకపోతే ఇలాంటివి యువతకు అలవాటయ్యే ప్రమాదం లేకపోలేదు. ఎవరి పని వారు చేసుకుని వ్యాపారం చేసుకునే వారి వద్దకు వెళ్లి దాడులు దౌర్జన్యాలకు తెగబడి దానిని ఆసరాగా చేసుకొని రాజకీయ అండలతో కౌంటర్ కేసులు చేయించుకుని లేదా దెబ్బలు తగిలాయని వాటిని ముందుకు పెట్టి అసలు దోషులు తప్పించుకునే ప్రమాదం లేకపోలేదు. పోలీసులే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది..



## పోలీస్ వారిని అభినందించిన..దేవాలయ కమిటీ...



కమిటీ--హనుమకొండ జిల్లా (ప్రతినిధి మౌళి హర్షం నేటి శుభోదయం); హనుమకొండ జిల్లా గుడేపాడు గ్రామం శ్రీ రామాలయ గుడి కమిటీ సభ్యులు, చైర్మన్ జనగాం సాంబయ్య, ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ అధికారులను, సిబ్బందిని బుధవారం నాడు సన్మానించి అభినందించారు. గత నెల జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీరామాలయ దేవాలయంలో దొంగలు పడ్డారు ఈ విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా 24 గంటలు నడవకముందే దొంగలను, దోచుకున్న రెండు లక్షలు విలువ కలిగిన సామాగ్రిని వారి నుండి స్వాధీన పరచుకున్నారు. అందుకుగాను గ్రామ శ్రీ రామాలయం కమిటీ చైర్మన్ సాంబయ్య వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అర్చక కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సిఐ ఆర్. సంతోష్ ను ఎస్ఐ. తిరుపతిని, స్టేషన్ పోలీస్ కానిస్టేబుల్ తిరుపతి శ్రీనివాస్ ,కటకం శ్రీనివాసులను గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ దోపిడీ కేసు పై సి ఐ సంతోష్ ఎంతో చాకచక్యంగా కేసును శోధించి సకాలంలో దోపిడి సొమ్మును, దొంగలను పట్టుకోవడం పై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## ప్రజా సేవే హరీష్ రావు లక్ష్యం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 03 :మాజీ మంత్రి, శాసనసభ ఉపపక్ష నేత హరీష్ రావు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న హరీష్ రావు గారు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ శ్రేణులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు..

## మాజీ మంత్రి హరీష్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 03 :మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి జన్మదిన సందర్భంగా వారి నివాసంలో హరీష్ రావు గారిని కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ శ్రీనివాస్.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు గారు నిరంతర ప్రజాసేవ, అంకితభావం,పరిపాలనా దక్షత మరియు తెలంగాణ అభివృద్ధికి చేసిన విశేష కృషిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కొనియాడారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా హరీష్ రావు గారు ఎంతో మంది యువ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు..

## మత్తు పదార్థాల నిరోధానికి సమిష్టిగా కృషి చేయాలి

**అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 03 నేటి శుభోదయ :మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరుగగా,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి,ఇకపై అవలంభించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలంను కట్టడి చేసేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. క్లోరోఫాం,డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి వాటిని వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తుండడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని,దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎవరు కూడా కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అవగాహన



కల్పించాలని సూచించారు.నిరంతర దాడులు కొనసాగిస్తూనే,మత్తు పదార్థాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు.పాఠశాలలు,కళాశాలల్లో మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ శుభం నగ్రాలే,ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి,జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాదం ఆపేందుకు మధ్యలో వెళ్ళి తీవ్ర గాయాల పాలు

**షాద్‌నగర్‌లో హోటల్ వద్ద ఘర్షణ..**

**కుడుముల రవి అనే వ్యక్తిపై కర్రలతో దాడి**

**మరో కేసు నమోదు చేసిన పోలీసులు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 03 :రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న వివేరా హోటల్ వద్ద జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి గాయపడిన ఘటనపై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫరూఖ్‌నగర్ మండలానికి చెందిన కుడుముల రవి (40) మే 31 రాత్రి తన స్నేహితులతో కలిసి హోటల్‌కు భోజనం కోసం వెళ్లాడు. అక్కడ రఘు, నక్కల శ్రీధర్ గౌడ్ మధ్య వాగ్వాదం జరుగుతుండగా, దానిని ఆపేందుకు రవి ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ క్రమంలో శ్రీధర్ గౌడ్‌తో పాటు అతని అనుచరులు రవిని దుర్భాషలాడి, హోటల్ కిచెన్‌లోని కర్రలతో దాడి చేసినట్లు ఆరోపించాడు. ఈ ఘటనలో రవి తలకు గాయం కావడంతో పాటు శరీరంలోని ఇతర భాగాలకు కూడా గాయాలైనట్లు తెలిపాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 461/2026 కింద బీఎన్‌ఎస్ సెక్షన్ 118(1), 352 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తును పోలీసులు కొనసాగిస్తున్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఘనంగా అటవీ శాఖ అవగాహన ర్యాలీ




(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 03: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా, సిరికొండ అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 01, 2026 నుండి జూన్ 12, 2026 వరకు ప్రతిరోజూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా (తేది: 03/06/2026) సిరికొండ అటవీ శాఖ కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ వరకు సిబ్బందితో కలిసి ఒక భారీ అవగాహన ర్యాలీని అత్యంత ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా సిరికొండ అటవీ శ్రేణి అధికారి (ఖీ=హ) శ్రీ కె. నర్సింగరావు గారు మాట్లాడుతూ.. అడవుల రక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. అటవీ సంరక్షణలో




ప్రజలందరూ అటవీ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు రాష్ట్ర సంపద, దేశ సంపద అయిన అడవులను మరియు వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పర్యావరణాన్ని, అడవులను సంరక్షించి, రాబోయే భవిష్యత్ తరాలకు సురక్షితమైన కానుకగా అందించాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉంధన్నారు ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## వరంగల్ సైబర్ పోలీస్ స్టేషన్..!!



డీఎస్పీగా వెంకటరమణ-హనుమకొండ జిల్లా ప్రతినిధి(మౌళి ఆర్షం )నేటి శుభోదయ (జూన్ 3);- వరంగల్ సైబర్ పోలీస్ స్టేషన్ కు నూతన డిఎస్పీగా నియమితులైన ఎం. వెంకటరమణ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలు స్వీకరణ పై చర్చించారు.ఈ సమావేశంలో కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. "సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వేగంగా స్పందించాలని సూచించారు. బాధితులకు తక్షణమే సహాయం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రజల్లో సైబర్ భద్రతపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని కమిషనర్ పేర్కొన్నారు ఆన్లైన్ మోసాలు, ఫేక్ లింకులు, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలను ఘననీయంగా తగ్గించవచ్చు అని ఆయన అన్నారు. కాగా, ఇంతకుముందు వరంగల్ సైబర్ క్రైమ్ డీఎస్పీగా పనిచేసిన కె. గిరికుమార్‌ను మహబూబ్‌నగర్ సైబర్ క్రైమ్ డీఎస్పీగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ సైబర్ నేరాల నియంత్రణ, ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేస్తారని పోలీసు వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కూరాకుల గోపి మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు

**: సాదిక్ అలీ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం నాయకులు కూరాకుల గోపి మృతి పట్ల రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోపి మరణవార్త తనను తీవ్రంగా కలచివేసిందని, ఆయన మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.తన సారథ్యంలో నిర్వహించిన "పాపులర్ ఛానల్" న్యూస్‌లో కూరాకుల గోపి ఎంతో నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేశారని సాదిక్ అలీ గుర్తు చేసుకున్నారు. వార్తల సేకరణలో నిజాయితీ, ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి, వృత్తి పట్ల అంకిత భావంతో ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించు కున్నారని తెలిపారు. సంస్థ అభివృద్ధికి గోపి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గోపి కేవలం సహచర జర్నలిస్టు మాత్రమే కాకుండా ఆత్మీయ మిత్రుడని సాదిక్ అలీ పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కలిసి పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం తనకు వ్యక్తిగతంగా అపారమైన నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన సలహాలు, సహకారం, స్నేహపూర్వక స్వభావం ఎప్పటికీ మరువలేనివని అన్నారు. కూరాకుల గోపి మరణం జర్నలిస్టు సమాజానికే కాకుండా సమాజానికి కూడా తీరని లోటని సాదిక్ అలీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోపి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన జ్ఞాపకాలు పాత్రికేయ లోకంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

## ఆక్రమణలను తొలగించండి పేదల పక్షాన పోరాటం తప్పదు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**- ఎన్నెస్పి భూముల సర్వేను పరిశీలించిన సిపిఐ బృందం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అధికార యంత్రాంగం నిష్పక్షపాతంగా ప్రభుత్వ భూములు అక్రమించిన వారిపై చర్యలు తీసుకుని ఆక్రమణలను తొలగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. ఆక్రమణలను తొలగించకపోతే పేదలచే ప్రభుత్వ భూములు అక్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హవేలీ సిపిఐ కార్యాలయంలో జరిగిన హవేలీ శాఖ సమావేశం నానబాల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం సంపన్నుల పట్ల, కబ్జాదారుల పట్ల మేతక వైఖరిని అవలంభిస్తుందన్నారు. నిలువ నీడ లేక కాలువలపై గుడిసెలు వేసుకున్న వారిని బలవంతంగా ఖాళీ చేయించిందని ఈ ఖాళీ చేయడానికి ఎవరు కారకులో వారే ఇప్పుడు నాగార్జున సాగర్ కాలువ కట్టలను అక్రమిస్తున్నారని సురేష్ ఆరోపించారు. ప్రభుత్వం తమకు అండగా నిలబడుతుందని ఆక్రమణదారులు, కబ్జాదారులు విస్తృత ప్రచారం చేస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని సురేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా యంత్రాంగం ఇదే రీతి అవలంభిస్తే పేదలను సమీకరించి ప్రభుత్వ భూములను - అక్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు.- సర్వే పరిశీలన ప్రభుత్వ భూముల ఆక్రమణకు సంబంధించి సిపిఐ ఫిర్యాదు మేరకు



జరుగుతున్న ఆక్రమణలను సిపిఐ బృందం పరిశీలించింది. నీటిపారుదల -శాఖ, కార్పోరేషన్, రెవెన్యూ అధికారులు బుధవారం 12వ డివిజన్లో ఎన్నెస్పి కాలువ ఆక్రమణలకు సంబంధించి సర్వే నిర్వహించి మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా సురేష్ అధికారులతో మాట్లాడుతూ నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించాలని సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఏరియా సిపిఐ కార్యదర్శి ఏనుగు గాంధీ, సహాయ కార్యదర్శి నానబాల రామకృష్ణ, నాయకులు ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎనుమాముల మార్కెట్‌కు కొత్త సారథి

**-బాధ్యతలు చేపట్టిన యార ప్రియాంక**



వరంగల్ ప్రతినిధి, జూన్ 03 (నేటి శుభోదయ) :మార్కెట్లో దళారుల ప్రమేయం లేకుండా రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూడటం. రైతులకు రక్షణగా నిలుస్తామని నూతన మార్కెట్ చైర్ పర్సన్ గా ప్రియాంక అన్నారు.వరంగల్ లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలక వర్గాన్ని నియమించింది. ఈ కమిటీ చైర్ పర్సన్ గా ప్రియాంక, వైస్ చైర్ పర్సన్ గా జనార్ధన్ బాధ్యతలు చేపట్టనున్నారు.ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఈ మార్కెట్ కు నూతనంగా ఛైర్మన్ గా పులి ప్రియాంక- అనిల్ కుమార్ నియమితులై బుధవారం పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్, మార్కెట్ అధికారులు, సిబ్బంది హమాలి, దాడువాయి సంఘ నాయకులు హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిజేశారు

మార్కెట్ నూతన ఉన్నతశ్రేణి కార్యదర్శి గా శ్రీనివాస్



వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ నూతన ఉన్నతశ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ నియామితులైయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులు, వ్యాపారులు మరియు మార్కెట్ కి సంబంధించిన వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ నియామకాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ కమిటీలను మరింత సమర్ధవంతంగా నిర్వహించే లక్ష్యంతో పాలకవర్గాల నియామక ప్రక్రియ కొనసాగుతున్నదని పేర్కొన్నారు.ఇప్పటివరకు తెలంగాణలో మొత్తం 191 వ్యవసాయం మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమించినట్లు ఆయన వెల్లడించారు. కొత్తగా నియమితులైన చైర్ పర్సన్ ప్రియాంక, వైస్ చైర్ పర్సన్ జనార్ధన్ కు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. వారి నాయకత్వంలో ఎనుమాముల మార్కెట్ మరింత అభివృద్ధి చెందడంతో పాటు రైతులకు మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రముఖ వ్యవసాయ మార్కెట్లో ఒక్కటైన ఎనుమాముల మార్కెట్ కు కొత్త పాలకవర్గం నియామకం కావడం వల్ల మార్కెట్ నిర్వహణ, రైతులకు అందే సౌకర్యాలు, వ్యాపార కార్యకలాపాల విస్తరణకు మరింత భూతం లభించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని హామాలి కూలి మృతి

**హమాలీ పనికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా ఈ ఘటన**

**ఢీకొట్టిన రెండు ద్విచక్ర వాహనాలు పరారు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై పొదిలి వెంకన్న**



బోనకల్, జూన్ 3 ::ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘట మండల కేంద్రంలో బుధవారం వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారీ పై సాగర్ కాలువ సమీపంలో ఉదయం 7:30 గంటల సమయంలో చోటుచేసుకుంది. హమాలి పనికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతూ ఈ ఘటన జరిగింది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన బోనకల్ గ్రామానికి చెందిన తోటపల్లి వెంకటేశ్వర్లు (65) ప్రతిరోజు లాగే బుధవారం కూడా బోనకల్ సాగర్ కాలువ సమీపంలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో హమాలీ పనులకు వెళ్లాడు. పనులు అనంతరం తిరిగి తన టీవీఎస్ ద్విచక్ర వాహనం పై ఇంటికి బయలుదేరాడు. వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారిలోనే సాగర్ కాలువ సమీపంలోనే రెస్టారెంట్ వద్ద మొక్కజొన్న కొనుగోలు కేంద్రం నుంచి రోడ్డు ఎక్కే ప్రయత్నం చేస్తుండగా అదే సమయంలో బోనకల్ వైపు నుంచి కారు వస్తూ కారు ప్రమాదం నుంచి బయటపడ్డాడు. అదే సమయంలో ఎదురుగా రెండు మోటార్ సైకిల్ వస్తుండగా ముందుగా స్కూటీ తోటపల్లి వెంకటేశ్వర్లు టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో తోటపల్లి వెంకటేశ్వర్లు కింద పడిపోగా ఆ వెంటనే వెనుక వస్తున్న మరో ద్విచక్ర వాహనం రోడ్డుపై పడిన తోటపల్లి వెంకటేశ్వర్లను బలంగా ఢీ కొట్టింది. దీంతో వెంకటేశ్వర్లు తీవ్ర గాయాలై చెవుల ద్వారా రక్తస్రావం తీవ్రంగా అయింది. దీంతో స్థానికులు సమాచారం మేరకు కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మంలోని మమతా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుని భార్య లక్ష్మి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై




పొదిలి వెంకన్న తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఢీకొట్టిన రెండు ద్విచక్ర వాహనాలు పరారైనట్లు స్థానికులు తెలిపారు.

## అధికారుల నోటీసులు ఎన్ని నోటీసులు ఇస్తే మాకెందుకు బెంగ అర్చనమ్మ అండ ఉండగా

**ఏసీపీ ప్రతాప్ వైఖరిపై ఎన్ని విమర్శలు వచ్చిన మాకేం పట్టింపు లేదు.టీపీఎస్ అర్చన అమ్మ చల్లని చూపులు మాపై ఉంటే ఎంత పెద్దదైన అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చు.ప్రజా ఫిర్యాదు చేస్తే మాకేం పని అనే ధోరణిలో టౌన్ ప్లానింగ్ యంత్రాంగం.**




ఎల్బీనగర్,జూన్ 3(నేటి శుభోదయ):టిపిఎస్ అధికారి అర్చన అమ్మ అండదండలతో విక్రమార్కులకు ఎంతో హ్యాపీగా సాగుతున్న అక్రమ నిర్మాణాల దందా.అందులో భాగంగానే ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని బీడీ రెడ్డి గార్డెన్ నుండి నంది హిల్స్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ అక్రమ షెడ్ నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ,అధికారులు కేవలం నోటీసులు జారీ చేయడానికే పరిమితమయ్యారని ప్రజలు మండిపడుతున్నారు.అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం వ్యవహరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది.నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చామని అధికారులు చెబుతున్నప్పటికీ,పనులు మాత్రం యథావిధిగా కొనసాగుతుండటం వెనుక అసలు కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.నోటీసులు జారీ చేయడం ఒకవైపు,నిర్మాణం కొనసాగడం మరోవైపు ఉండటంతో అవి కేవలం తూతూ మంత్రంగా మారిపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.డిప్యూటీ కమిషనర్ భువనగిరి శ్రీనివాస్,ఏసీపీ ప్రతాప్,టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ అర్చన,చైన్‌మెన్ సత్యనారాయణల పర్యవేక్షణలోనే ఈ ప్రాంతం ఉండగా ఇంత పెద్ద నిర్మాణం ఎలా జరుగుతోందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ముఖ్యంగా ఏసీపీ ప్రతాప్ వ్యవహారం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని,ఫిర్యాదులపై స్పందన లేకపోవడం వల్ల అక్రమ నిర్మాణదారులు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపిస్తున్నారు.టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ అర్చనపై కూడా స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.సెక్షన్ ఆఫీసర్ అర్చన ఆశీర్వాదం ఉంటే చాలు ఎన్ని అక్రమ నిర్మాణాలైనా చేసుకోవచ్చు అనే వ్యాఖ్యలు ప్రజల మధ్య వినిపిస్తున్నాయి.అధికారుల నిర్లక్ష్యమా.? లేక లంచాలే కారణమా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ మున్సిపల్ నియమ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అందినంత దోచుకోవడమేనా డ్యూటీ..అందినంత అందుకో దొరికినంత పుచ్చుకో అన్న ధోరణిలో ఎల్బీనగర్ సర్కిల్ లో కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో మున్సిపల్ శాఖ పై ప్రజల విశ్వాసం పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణలో భూముల ధరలు పెంపు..జూన్ 5 నుంచి అమల్లోకి



హైదరాబాద్, రాజేంద్రనగర్, జూన్ 3(నేటి శుభోదయ): తెలంగాణలో సవరించిన భూముల ధరలు జూన్ 5 నుంచి అమల్లోకి రానున్నాయి.భూముల ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ధరలను సవరిస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.భూముల విలువల సవరణను శాస్త్రీయంగా,హేతుబద్ధంగా చేపట్టినట్లు పేర్కొన్నారు.ఆర్థిక నిపుణులు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదిక మేరకు ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని విస్తృత స్థాయిలో అధ్యయనం నిర్వహించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు.ప్రాంతాల వారీగా మార్కెట్ ధరలు,రిజిస్ట్రేషన్లు,ప్రభుత్వ విలువల మధ్య వ్యత్యాసాలను పరిశీలించి శాస్త్రీయ పద్ధతిలో కొత్త విలువలను నిర్ణయించామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సమగ్ర కసరత్తు లేకుండా..అశాస్త్రీయ పద్దతుల్లో 2021-22 సంవత్సరాల్లో కేవలం 6 నెలల వ్యవధిలోనే రెండు సార్లు భూముల ధరలను పెంచడంతో పాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలను 6 శాతం నుంచి 7.5 శాతానికి పెంచిందని మంత్రి పొంగులేటి గుర్తుచేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన సవరణలు క్షేత్రస్థాయి అధ్యయనం లేకుండా కేవలం శాతం గణనల ఆధారంగా,పట్టికల ప్రకారం చేపట్టడం వల్ల కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువ కంటే చాలా తక్కువగా,మరికొన్ని ప్రాంతాల్లో అధికంగా విలువలు నిర్ణయించినట్లు స్పష్టం చేశారు.వాస్తవ మార్కెట్ ధరలకు..ప్రభుత్వ విలువలకు మధ్య భారీ అంతరం ఉండటం వల్ల భూ లావాదేవీలలో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని..ఈ పరిస్థితులను సరిదిద్దేందుకు రాష్ట్రంలోని అన్ని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల (ఎస్ ఆర్ ఓ)పరిధిలో మార్కెట్ విలువల పునర్విమర్శ చేపట్టామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.గ్రామీణ,పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు స్థానిక పరిస్థితులను పరిశీలించి సవరించిన విలువలను రూపొందించి ఆమోదించాయని పేర్కొన్నారు.ఇక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా..

వాస్తవ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా,పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఈ సవరణలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి,భూ లావాదేవీలలో పారదర్శకత పెంపునకు,ప్రభుత్వ ఆదాయ వృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు.

## గ్రామ,వార్డు సభల నిర్వహణపై సమీక్ష

**అధికారులకు దిశానిర్దేశం చేసిన అదనపు కలెక్టర్లు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 03 నేటి శుభోదయ :ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4,6,8,10వ తేదీలలో పంచాయతీల్లో గ్రామ సభలు,మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.మండల ప్రత్యేక అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలు,తహసిల్దార్లు,ఎం.పీ.ఓలు,వివిధ శాఖల అధికారులకు జిల్లా ఉన్నతాధికారులు గ్రామ,వార్డు సభల నిర్వహణకు సంబంధించి పాటించాల్సిన విధి,విధానాలు,ప్రస్తావించాల్సిన అంశాలు,ప్రజలకు విశదపర్చాల్సిన విషయాలు,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం గురించి అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,భుజంగరావు దిశానిర్దేశం చేశారు.గ్రామ,వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా ప్రణాళికాబద్దంగా కృషి చేయాలని అన్నారు.సభ నిర్వహణకు ఒకరోజు ముందే టాంటాం ద్వారా,ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు ముందస్తుగానే సమాచారం తెలియజేయాలని తెలిపారు.పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పన కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ గురించి సభలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ,ఈ కార్యక్రమానికి




సహకరించాల్సిందిగా కోరాలని సూచించారు.ఎస్.ఐ.ఆర్ అమలులో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర క్రియాశీలకం అయినందున రాజకీయ పార్టీలు సత్వరమే బీ.ఎల్.ఏలను నియమించుకుని నిర్దేశిత నమూనాలో జాబితాను సమర్పించేలా ప్రజాప్రతినిధులను కోరాలని అన్నారు.ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు,విత్తనాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దరిమిలా పంటల మార్పిడి ఆవశ్యకత గురించి రైతులకు తెలియజేయాలని,వర్షపు నీటి నిలువ,పొదుపుగా సాగు జలాల వినియోగం,అవసరం మేరకే ఎరువులు,క్రిమిసంహారక మందుల వాడకంపై అవగాహన కల్పించాలని హితవు పలికారు.పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి,వాటిని సంరక్షించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పాలని, ప్రకృతి సమతుల్యత కోసం అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు.అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆపదమిత్ర వాలంటీర్ల సేవలను సద్వినియోగం చేసుకోవడం, ఎవరికైనా విపత్తుల వల్ల నష్టం సంభవిస్తే ఆయా పథకాల ద్వారా ప్రభుత్వాలు అందించే నష్టపరిహారం గురించి సభలలో తెలియజేయాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత,తడి,పొడి చెత్త నిర్వహణ,ప్లాస్టిక్ వినియోగం నియంత్రణపై ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని, వాల్టా, వన్యప్రాణి సంరక్షణ చట్టాల గురించి తెలియజేయాలని సూచించారు. రక్షిత మంచినీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ,సానిటేషన్ వంటి వాటి కోసం ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరిస్తూ,వారి నుండి వచ్చే ఫిర్యాదులను సానుకూలంగా స్వీకరిస్తూ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రజలు భాగస్వాములయ్యేలా చూడాలని,రహ్ వీర్ వంటి పథకాల గురించి వారికి విశదపర్చాలని అన్నారు.ఆపద్బంధు,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం వంటి వాటిని అర్హులైన వారి సద్వినియోగం చేసుకునేలా ఆయా పథకాల గురించి అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకం గురించి,రెండవ విడత ఇళ్ళ మంజూరీ ప్రక్రియ గురించి సభలలో వివరించాలని అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ,గ్రామ,వార్డు సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు.ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే,డీ.ఆర్.ఓ గీత,డీ.ఎఫ్.ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్,డీ.ఆర్.డీ.ఓ సాయన్న,జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్,నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,నిజామాబాద్,బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్,విజయలక్ష్మి,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

